నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
ఆదివారం | ఆగస్టు 04, 2024 | www.navatelangana.com

బాధ్యతలు స్వీకరించిన అధికారులు

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిగా సురేందర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందించారు.



కలెక్టర్‌ను కలిసిన కిషోర్, సురేందర్

శ్రీనిధి జోనల్ మేనేజర్ గా అనంత కిషోర్

స్త్రీ నిధి జోనల్ మేనేజర్‌గా కిషోర్ బాధ్యతలు స్వీకరించి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందించారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

నవతెలంగాణ-వర్ని

కేరళ వరద బాధితుల కోసం సీపీఐ(ఎం) వర్ని ఏరియా కమిటీ ఆధ్వర్యంలో శనివారం విరాళాలు సేకరించారు. కేరళ వరద బాధితులను ఆదుకునేందుకు దేశంలో సీపీఐ(ఎం) కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లి విరాళాలు సేకరించి, కేరళ ప్రజలకు అండగా నిలవాలనే పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు వర్ని, రుద్రూర్ మండలాల్లో విరాళాలు సేకరించామని పార్టీ ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ తెలిపారు. విరాళాలు రూ.3,890 వచ్చాయని జిల్లా కమిటీ ద్వారా కేరళ రాష్ట్రంలోని, వయనాడ్ బాధితులకు పంపిస్తామని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సాయిబాబా లక్ష్మణ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



విరాళాలను సేకరిస్తున్న నాయకులు

పల్లెలకు సుస్తి

- పారిశుధ్య లోపంతో ప్రబలుతున్న విషజ్వరాలు

నవతెలంగాణ-రామారెడ్డి

పల్లెల్లో పారిశుధ్య లోపంతో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. వర్షాలు కురుస్తుండటంతో వైరస్ ప్రభావం ద్వారా, దోమల ద్వారా విష జ్వరాలు ప్రజలను పీడిస్తున్నాయి. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలో అధికారికంగా అన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 2 డెంగ్యూ కేసులు నమోదు కాగా, అనధికారికంగా అనేక డెంగ్యూ, టైఫాయిడ్, వైరల్ ఫీవర్ విజృంభిస్తున్నాయి. వీటి ప్రభావంతో కీళ్ల నొప్పులతో బాధపడుతూ, రక్త కణాలు తగ్గడం, జ్వరం తగ్గుతూ తిరిగి రావడం, వంటి లక్షణాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో సర్పంచ్ల పదవీకాలం పూర్తి కావడంతో, గ్రామానికి పంచాయతీ కార్యదర్శి అన్ని తానై పనులు చేయిస్తున్నా, పారిశుధ్య లోపం కొట్టొంచినట్లు కనిపిస్తుంది.

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 525 గ్రామపంచాయతీలున్నాయి. ప్రతిరోజు చెత్తను సేకరించ వలసిన గ్రామపంచాయతీ, వారానికి ఒకటి, రెండు రోజులు మాత్రమే చెత్త సేకరించడం, గతంలో వర్షాకాలంలో నీరు నిల్వ ఉంటే ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్, దోమల నివారణ ప్రత్యేక చర్యలు తీసుకునేవారు. అధికారుల పాలనలో నివారణ చర్యలు నిలిచిపోయి, పారిశుధ్యం పడకేసింది. మండలంలో పలు గ్రామలతో పాటు తండాల్లో వైరల్ ఫీవర్ విజృంభిస్తున్న, స్థానిక ప్రభుత్వ సిబ్బంది గ్రామంలో ఇంటింటి సర్వే చేపట్టకపోవడం, గ్రామాల్లో విజృంభిస్తున్న విష జ్వరాలను ఉన్నతాధికారులకు నివేదిక అందించకపోవడం వంటి కారణాలతో అధికారుల వద్ద, సమాచారం నమోదు చేయకపోవడం,వైద్యం అందించక పోవటం నిర్లక్ష్యానికి నిదర్శనం. గ్రామాల్లో ప్రజలు స్థానిక ఆర్ఎంపి డాక్టర్లతో వైద్యాన్ని తీసుకున్న జ్వరాలు తగ్గకపోవడంతో, జిల్లా కేంద్రం కామారెడ్డిలోని ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి, ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పంచాయతీరాజ్ అధికారులు వెంటనే స్పందించి గ్రామాల్లో పారిశుధ్య పనులను నిర్వహించాలని, ప్రజలకు పారిశుధ్యం పై అవగాహన కల్పించాలి. వైద్యాధికారులు వెంటనే గ్రామాల్లో సర్వే నిర్వహించి, విష జ్వరాలకు సంబంధించిన వైద్యాన్ని చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పరిశుభ్రత పాటించాలి

గ్రామాల్లో పరిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాము. ప్రజలు ఇండ్లల్లో, ఇంటి పరిసరాల్లో శుభ్రతను పాటించాలి. వ్యర్థాలను ప్రతిరోజు చెత్త బండి లో వేయాలి. నీరు నిల్వ ఉన్నచోట, దోమలు ఉండకుండా ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేస్తున్నాము.

– తిరుపతి రెడ్డి. ఎంపీడీవో రామారెడ్డి

రెండు డెంగీ కేసులు

అన్నారం లో అధికారికంగా రెండు డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. గ్రామాలలో విషజ్వరాలపై వైద్య సిబ్బందితో సర్వే నిర్వహిస్తాం. వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యం అందిస్తాము.

– మానస. పిహెచ్‌సి వైద్యులు అన్నారం





మాట్లాడుతున్న ఎస్పీ సింధుశర్మ

గంజాయి..

మత్తు పదార్థాలపై నిఘా

- పేకాట, జూదం, తదితర వాటిని ఉక్కు పాదంతో అణిచివేయాలి
- సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పి సింధుశర్మ

నవతెలంగాణ-కామారెడ్డి

గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, పేకాట, జూదం, తదితర వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉక్కు పాదంతో అణిచివేయాలి అనీ జిల్లా ఎస్పీ సింధుశర్మ పోలీసులకు సూచించారు. సమగ్ర విచారణతో నేరస్తులకు న్యాయ స్థానం ద్వార శిక్ష పడే విధంగా పోలీస్ అధికారులు బాధ్యతగా కృషి చేయాలని, రోడ్డు ప్రమాదాల నివరణపై అన్ని స్థాయిల అధికారులు మరింత దృష్టి సారించాలన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్ పి సింధు శర్మ నెలవారి నేర సమీక్ష సమావేశాలు నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి డిఎస్పి, సిఐలను, ఎస్ఐలను అడిగి కేసు ఫైల్స్ ను పరిశీలించారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ నేరస్తులను పీ టి వారెంట్ ద్వారా కోర్టు లో ప్రవేశపెట్టి సైబర్ బాధితులకు భాసటగా నిలవాలని సూచించారు. నేర నియంత్రణతో పాటు, జరిగిన నేరాలను చేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ, స్వచ్ఛంధంగా వారి గ్రామలలో, ప్రధాన కూడళ్లలో, సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే నరసింహారెడ్డి, డీఎస్పీలు నాగేశ్వరరావు, సత్యనారాయణ, శ్రీనివాసులు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జార్జ్, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ మురళి, సీఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికులతో మాట్లాడుతున్న రమేశ్‌బాబు

పాలకులు మారినా..

బతుకులు మారలే

- మున్సిపల్ కార్మికుల సమస్యలపై 6న ధర్నా
- జయప్రదం చేయండి : సీఐటీయూ పిలుపు

నవతెలంగాణ-కంఠేశ్వర్

'గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ అనే పదమే లేకుండా అందరినీ పర్మినెంట్ చేస్తానని చెప్పి కాలం వెళ్లదీసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కార్మికుల వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతున్నప్పటికీ కార్మికుల వేతనాలు పెంచలేదు. సమస్యలు పరిష్కరించలేదు. పాలకులు మారినా మున్సిపల్ కార్మి కుల బతుకులు మారలేదని' మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా గౌరవ అధ్యక్షులు రమేశ్‌బాబు అన్నారు. మున్సిపల్ కార్మికు ల సమస్యలపై ఆగస్టు 6న తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్పొరేషన్ పరిధిలో వివిధ కేంద్రాల్లో శనివారం తెల్లవారుజామున కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ 'గత పది సంవత్సరాల క్రితం అప్పటి బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తాము అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ అనే విధానాన్ని రద్దు చేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారు. పది సంవత్సరాలు గడిచినప్పటికీ కార్మికుల బతుకులు మాత్రం మార్చలేదు. నేటి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కార్మికుల వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చింది. హామీ ఇచ్చి ఎనిమిది నెలలు అవుతున్నప్పటికీ కార్మికుల సమస్యలు పరిష్కరించలేదు. కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలను పెంచాలని డిమాండ్ చేయటంతో పాటు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఇవ్వాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలని' ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా చనిపోయిన కార్మికుల అంత్యక్రియల ఖర్చులు 20 వేల రూపాయలు ఇవ్వాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ ఆదేశాలు ఇచ్చినప్పటికీ నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలో 22 మందికి పైగా కార్మికులు, ఒత్తిడిని తట్టుకోలేక నలుగురిని కోల్పోయామని తెలిపారు. వారికి వెంటనే డబ్బులు చెల్లించాలని అదేవిధంగా కార్మికులపై పని భారాన్ని తగ్గించి, కార్పొరేషన్ పరిధిలో ఉన్న కార్మికులందరినీ రోజువారి హాజరు పరిచి అందరూ విధుల్లో ఉండే విధంగా చర్యలు చేపట్టి కార్మికులను ఆదుకోవాలని కోరుతూ ఆగస్ట్ 6న జరిగే మున్సిపల్ కార్పొరేషన్ వద్ద ధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు భూపతి, ఏక్ నాథ్, సంతోష్ గౌడ్, నరేష్ తదితరులతో పాటు కార్మిక నాయకులు పాల్గొన్నారు.

వాక్ ఫర్ ఇన్నోవేషన్

అందరి దృష్టిని ఆకర్షించింది

- కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి

తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం నిర్వహించిన 'వాక్ ఫర్ ఇన్నోవేషన్' కార్యక్రమం కామారెడ్డి జిల్లాలో అందరి దృష్టిని ఆకర్షించిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ప్రధాన కార్యక్రమం అయిన 'ఇంటింటా ఇన్నోవేటర్ 2024' ప్రచారంలో భాగంగా కామారెడ్డి జిల్లాలో నిర్వహించిన 'వాక్ ఫర్ ఇన్నోవేషన్' కార్యక్రమన్ని నిజాం సాగర్ చౌరస్తా నుండి గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ వరకు జరిగిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. గ్రామీణ తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్క ఆవిష్కర్తను ఇంటింటా ఇన్నోవేటర్ కు దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరారు . తమ అద్భుతమైన ఆలోచనలతో, స్థానిక సమస్యలకు ఆవిష్కరణలు తయారు చేసి ఆ సమస్యకు అడ్డుకట్ట వేసిన ప్రతి ఒక్క ఆవిష్కర్తను దరఖాస్తు చేసుకునేందుకు ఆహ్వానిస్తున్నాము అని పేర్కొన్నారు. సవాళ్లను పరిష్కరించే అత్యంత ఆశాజనకమైన పరిష్కారాలు ఆగస్టు 15, 2024న అవార్డులతో గుర్తించబడతాయనీ, ఈ సంవత్సరం మరిన్ని ఔత్సాహిక ఆవిష్కర్తలకు సమగ్ర మద్దతు అందించేందుకు తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ సిద్ధంగా ఉంది అన్నారు.

జిల్లాలోని ప్రజలకు ఆవిష్కరణ సంస్కృతిపై అవగాహన కల్పించేందుకు చేసిన ఈ కార్యక్రమం నూతన ఆవిష్కరణల సంస్కృతి గురించి గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు, గ్రామీణ ఆవిష్కర్తలు ప్రజలకు సాధికారత కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.

'వాక్ ఫర్ ఇన్నోవేషన్' చొరవ గ్రామీణ స్థాయిలో ఆవిష్కరణల స్ఫూర్తిని రేకెత్తించడంతో పాటు, తెలివైన ఆలోచనలతో ప్రతిభావంతులను గుర్తించడం కూడా లక్ష్యంగా పెట్టుకుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం యొక్క జిల్లా ఇన్నోవేషన్ కోఆర్డినేటర్లు సంబంధిత జిల్లాలలో కామారెడ్డి జిల్లా నిర్దేశించిన ప్రాంతాలు,మార్గాల ద్వారా ఇంటరాక్టివ్ వాక్లతో ప్రజలతో మాట్లాడారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ఈ ఏడాది ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం యొక్క 6వ ఎడిషన్ కోసం దరఖాస్తులను స్వీకరిస్తోందనీ, 10 ఆగస్టు, 2024లోపు తమ దరఖాస్తులను సమర్పించాల్సిందిగా సమస్య పరిష్కార ఆలోచనలు ఉన్న ఆవిష్కర్తలందరినీ ప్రోత్సహిస్తున్నాము అన్నారు. షార్ట్ లిస్ట్ చేయబడిన దరఖాస్తుదారులు తమ ఆలోచనలను ఆగస్టు 15, 2024న ప్రదర్శించడానికి ఆహ్వానించబడతారు. అత్యంత ఆకర్షణీయమైన ఆవిష్కరణలకు గుర్తింపుతో పాటు మద్దతు కూడా లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్డీవో రంగనాథ్ , డిపిఓ శ్రీనివాస్ రావు , విద్యా శాఖ అధికారి రాజు , ఎం.ఆర్.ఓ. జనార్దన్, మున్సిపల్ కమిషనర్ సుజాత , డి డబ్ల్యూ ఓ భవయ్య , డీఎస్ఓ. సిద్ధి రాంరెడ్డి , ఈడీఎం. ప్రవీణ్ , టి ఎస్ ఐ సి. డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ గగన్, గవర్నమెంట్ డిగ్రీ, ఆర్ కే డిగ్రీ కాలేజ్ విద్యార్థులు, ఎన్. సి. సి విద్యార్థులు,వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ అశిష్ సంగ్వాన్

ఇజ్రాయిల్ దురంహకార

దాడులను నిరసించండి

- వామపక్షాల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-కంఠేశ్వర్

గత అనేక రోజులుగా పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను చేస్తూ అనేక మంది పిల్లలు, మహిళలు, యువకులను హతమార్చిన సంఘటనల సందర్భంలో ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తున్నట్టు వామపక్ష నాయకులు తెలిపారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శనివారం నగరంలోని ధర్నాచౌక్‌లో ఇజ్రాయిల్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య మాట్లాడారు.



దిష్టిబొమ్మ దహనం చేసిన నాయకులు

'పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తున్న అనేక దేశాలు, సంస్థలు చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించాలని సూచిస్తున్నప్పటికీ గతేడాది కాలం జరుగుతున్న మారణకాండను ఇరాన్ సమర్థించే సంస్థలను రెచ్చగొట్టే పద్ధతుల్లో యుద్ధంలోకి లాగాలనే ప్రయత్నం చేయటంలో భాగంగా ఇరాన్ నూతన అధ్యక్షుడు ప్రమాణ స్వీకారానికి హాజరైన హమాస్ ముఖ్య రాజకీయ నేత హనీఏను ఇరాన్ రాజధాని లోనే ఇజ్రాయిల్‌లో హత్య చేసిన విషయం తెలిసిందే. అంతకు కొద్ది గంటల ముందే లెబనాన్ రాజధాని బీరుట్లో ఎసేబుల్ మిలిటరీ కమాండర్ సుకుర్ను కూడా ఇజ్రాయిల్ హత్య చేసింది. హమాస్ కానీ, హిసాబుల్ గాని ఇరాన్ కు ఇస్తున్న ముఖ్యమైన సంస్థలు. దీనికి సమర్థిస్తూ ఇజ్రాయిల్ ను అన్ని రకాలుగా తాము అండగా ఉంటామని యుద్ధం ద్వారా లబ్ధి పొందాలని కుట్రతో అమెరికా మద్దతును తెలపటం హేయమైన చర్యని' ఖండించారు. సామ్రాజ్యవాద దురహంకారంతో అమెరికా కనుసనల్లో ఇజ్రాయిల్ దాడులు చేస్తుందని ఇది ప్రపంచ క్షేమం కోరుకునే వారు ఎవరు సమర్థించారని ఇజ్రాయిల్ దాడులను మానుకోవాలని ధర్నా చౌక్ లో నినాదాలు చేసి ఇజ్రాయిల్ దిష్టిబొమ్మను దగ్ధం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నాయకులు సుజాత, కటారి రాములు, విగ్నేష్, డెమోక్రసీ నాయకులు శివ గంగాధర్, ప్రజాపంథానాయకులు సుధాకర్, గోదావరి, సంధ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఈనెలలో 7, 21, 28న

సదరం క్యాంపులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

దివ్యాంగుల వికలాంగత్వ నిర్ధారణ కొరకు ఈ నెల లో 07, 21, 28 న ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, నిజామాబాద్ నందు సదరం క్యాంపులను నిర్వహించనున్నట్టు డిఆర్‌డిఏ అధికారి సాయి గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదరం స్లాట్‌లను నెల 04 రోజున ఉదయం 11.30 గంటల నుండి మీసేవలో స్లాట్ బుక్ చేసుకొని, రెన్యూవల్ స్లాట్ బుక్ చేసుకొనుటకు రూ.35/- లు చెల్లించవలసి ఉంటుందని, స్లాట్ బుక్ అయిన వారు స్లాట్ రసీదు పొందవలెను అని, ఇది వరకే స్లాట్ బుక్ చేసికొని వెయిటింగ్ లిస్టు పొందిన వారికి మీ సేవ నందు ఎంట్రీ చేయించిన మొబైల్ నెంబరుకి స్లాట్ బుక్ అయ్యి సదరం క్యాంపు తేది, స్థలం వివరాలు ఎస్ఎంఎస్ ద్వారా పంపబడుతుందని తెలిపారు. ఎస్ఎంఎస్ నందు సదరం క్యాంపు తేదీ మాత్రమే సంబందిత దివ్యాంగులు హాజరు కావలసినదిగా కోరారు. ఈ సదరం క్యాంపులకు హాజరు అగుటకు ముందుగా మీ సేవా కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకొని, స్లాట్ బుకింగ్ తేది ప్రకారం సదరం క్యాంపునకు హాజరు కాగలరనీ, క్యాంపునకు వచ్చునప్పుడు స్లాట్ బుక్ చేసుకున్న రశీదు తో పాటు మీసేవలో ఇచ్చిన పాస్ పోర్ట్ సైజ్ పోటో, ఆధార కార్డు జీరాక్స్ కాపీ, ఇదివరకు మీరు ప్రభుత్వ లేదా ఇతర ఆసుపత్రిలో చూయించుకున్న సంబంధిత మెడికల్ రిపోర్టులు అనగా శారీరక వికలత్వం వారు ఎక్స్ రే, స్కానింగ్, పక్షవాతం వారు ఎంఆర్ఐ, సిటీ స్కాన్ రిపోర్టులు, వినికిడి వికలత్వం వారు బేర టెస్ట్ వంటి రిపోర్టులు ఒరిజినల్, జీరాక్స్ లు తప్పని సరిగా తీసుకురాగలరు అని, రిపోర్టులు తీసుకొని రానిచో ఆ దివ్యాంగులను సంబంధిత డాక్టర్ చూడరు అని, సదరం సర్టిఫికేట్ రెన్యూవల్ వున్న వారు ఓల్డ్ సదరం సర్టిఫికేట్ తో పాటుగా సంబంధిత మెడికల్ రిపోర్టులు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. సదరం సర్టిఫికేట్ గడువు ముగిసిన లబ్ధిదారులు త్వరగా రెన్యూవల్ చేసుకోగలరు. లేని యెడల మీకు చేయూత పించనులు నిలిపివేయబడును అని దివ్యాంగులకు తెలిపారు.

రుణమాఫీ వస్తదా.. రాదా?

- పేర్లు తప్పుల వలన ఆగిన రుణమాఫీ
- అకౌంట్లో డబ్బులు పడక ఆందోళనలో అన్నదాతలు

నవతెలంగాణ-నిజాంసాగర్

రైతులకు రుణమాఫీ వస్తుందా లేదా అని రైతులు ఆధార్ కార్డు పట్టుకొని వ్యవసాయ అధికారుల వద్దకు తిరుగుతున్నారు. ప్రభుత్వం రూ.2లక్షల రుణమాఫీ ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు రెండు విడతలుగా రుణమాఫీకి సంబంధించి నిధులు రైతుల ఖాతాలో జమ చేశారు. మండలంలోని మూడు సొసైటీ పరిధిలోని ఇంచుమించుగా 1600 మంది రైతుల రుణమాఫీకి సంబంధించి పేర్లు తప్పు ఉండడం వలన వారి డబ్బులు ఖాతాలో పడలేవు. దీంతో తమకు రుణమాఫీ వస్తుందా లేదా అని రైతులు ఆందోళన చెందుతున్నారు. కొంతమంది రైతులు రుణమాఫీకి సంబంధించి సొసైటీకి వెళ్లి చెక్ చేయగా ఆధార్ నంబర్ రైతుది ఉంటే పేరు మాత్రం వేరే ఎవరిదో ఉన్నది అని రైతులు తెలిపారు. ఖరీఫ్ ప్రారంభం కావడం, రైతులంతా కష్టకాలంలో ఉన్న సమయంలో ప్రభుత్వం రుణమాఫీ చేసినప్పటికీ కొన్ని తప్పిదాల వల్ల కొందరి రైతుల రుణమాఫీకి నోచుకోవడం లేదు. ఏడు సంవత్సరం నుంచి ఇప్పటివరకు కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ ప్రారంభించలేదు. ఆన్‌లైన్‌లో తప్పిదం మూలంగా రేషన్ కార్డులో కుటుంబ యజమాని పేరు మిస్ కావడంతో రుణమాఫీకి సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు కుటుంబ సభ్యుల నిర్ణయం జరగకపోవడంతో రుణమాఫీకి అనర్హులం అవుతామని రైతులలో ఆందోళన మొదలైంది. వ్యవసాయ అధికారులు తక్షణమే సర్వే చేపట్టి ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చి రుణమాఫీకి కసరత్తు చేయాలని మండలంలోని రైతులు వేడుకుంటున్నారు.

మండల వ్యవసాయ అధికారి అమర్ ప్రసాద్‌ను వివరణ కోరగా..

సొసైటీ రికార్డు ప్రకారం రైతుల పేర్లు అన్ని రికార్డులో కరెక్ట్‌గానే ఉన్నాయి. అప్పట్లో రుణం తీసుకున్న వాటికి ఆధార్ అనుసంధానం కొంతమంది రైతులు చేసుకోలేరు దాని వలన రుణమాఫీకి సంబంధించి సొసైటీ హెడ్ ఆఫీస్ అయినా టీఎస్ క్యాబ్ టీం వాళ్ల రైతుల పేర్లను షఫిల్ చేయడం ద్వారా కొంతమంది రైతుల పేర్లు మిస్టేక్ అయ్యాయి. కావున ప్రభుత్వం మూడో విడత తర్వాత రైతుల పేర్లను సరి చేయడానికి ఆప్షన్ ఇస్తుంది. అప్పటి వరకు ఎంతమంది రైతుల పేర్లు తప్పుగా ఉన్నాయో వారందరివి ఆధార్, పంట పాస్ పుస్తకం, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌ను తీసుకొని ఉంచుతు న్నాం. ప్రభుత్వం నుంచి ఆప్షన్ రాగానే అన్ని సరి చేస్తాం.



వ్యవసాయాధికారి ప్రసాద్

డీ.శ్రీనివాస్ సేవలు చిరస్మరణీయం

- నిజామాబాద్ నగర మేయర్
- ఆయన విగ్రహం ఏర్పాటుకు కార్పోరేషన్‌లో తీర్మానం



నవతెలంగాణ-కంఠేశ్వర్

మాజీ మంత్రివర్యులు రాజ్యసభ సభ్యులు స్వర్గీయ ధర్మపురి శ్రీనివాస్ అకాల మరణం ఎంతో బాధాకరమని నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ తెలిపారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో మౌనం పాటించి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు చేసిన కృషి, నగర అభివృద్ధికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ధర్మపురి శ్రీనివాస్ రాష్ట్ర రాజకీయాలలో తనదైన శైలిలో ప్రజలకు ఎంతో సేవ చేశారని, నగర అభివృద్ధికి దోహదపడ్డారని ఆయన గుర్తుగా నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ చౌరస్తాలో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీ ధర్మపురి అరవింద్ ఇచ్చిన అభ్యర్థన మేరకు కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రవేశపెట్టిన తిర్మనాన్ని సభ్యుల మద్దతుతో ఆమోదం పొందినట్లు తెలిపారు. సమావేశానికి శాసన సభ్యులు ధనపాల్ సూర్యనారాయణ, మున్సిపాల్ కమీషనర్ మంద మకరంద్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు, పాల్గొన్నారు.



మౌనం పాటిస్తున్న కార్పొరేటర్లు

KAKATIYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCE FOR WOMEN

(Approved by AICTE, Affiliated to JNTUH) www.kitw.ac.in
Manikbhandar Nizamabad-503003.

Notification for Admission into B.Tech. 1st year Under B-Category (A.Y. 2024-25)

Eligible candidates may obtain application forms from the office of the college or download from college website and the filled in application forms should reach the Principal on or before 28-08-2024 along with the relevant certificates by paying application fee of Rs100 in person, by registered post or by e-mail : kitswnzb@gmail.com. Admissions shall be made strictly as per the guidelines issued by TGCHE. The tuition fee payable is Rs.55,000/- per annum.

SEATS AVAILABLE

Branch	AIML	CIVIL	EEE	ECE	CSE
Category-B Seats	18	09	09	36	36

For further details contact No.9848530393/9603684777 Secretary

ఫారెస్టు అధికారులకు సన్మానం


ఫారెస్టు అధికారులను సన్మానించిన పలువురు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

సారంగపూర్ అర్బన్ పార్క్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన లింబాద్రి గత నెల జులై 31న పదవీ విరమణ చేసిన సందర్భంగా వారి డిపార్ట్మెంట్‌లో ఘనంగా పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. శనివారం అర్బన్ పార్క్‌కు వచ్చిన సందర్భంగా అర్బన్ పార్క్ సిబ్బంది, పక్కనే ఉన్న బిఎడ్ కళాశాల సిబ్బంది కలిసి ఘనంగా సన్మానించారు. నూతనంగా చార్జీ తీసుకున్న ఎఫ్ఎస్ఓ సాయిలుకి కూడా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సతీష్, రేఖ, పోశెట్టి, ప్రసాద్, శశి, సందీప్, నాగేంద్ర ప్రసాద్, వాజీద్, తదిరులు పాల్గొన్నారు.

సామూహిక అన్నప్రాసన సీమంతం


సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న పలువురు

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని మగ్గిడి గ్రామ సమీపంలో గల ఇటుక బట్టి కార్మికులకు తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం సామూహిక అన్నప్రసన, గర్భిణి స్త్రీలకు శ్రీమంతాలు నిర్వహించినట్టు అంగన్వాడీ సూపర్‌వైజర్ వెంకట రమణమ్మ తెలిపారు. ఇక్కడ గల చిన్నారులకు బాలామృతం, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

5వ తేదీ నాటి ప్రజావాణి రద్దు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా ఈ నెల 5న రద్దు చేయడం జరిగిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ప్రారంభం అవుతున్న దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ నెల 12 నుంచి ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

ఆపరేషన్ ముస్కాన్‌లో 74 మంది పిల్లల గుర్తింపు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా జులై నెలలో కమిషనరేట్ పరధిలో మొత్తం 74 మంది పిల్లలను పట్టుకున్నట్టు సీపీ కల్మేశ్వర్ తెలిపారు. అలాగే కమీషనరేటు పరిధిలో 5 ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు తెలిపారు.

స్కాలర్స్ పాఠశాలలో మెహంది సంబరాలు



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని స్కాలర్స్ ఒలంపియాడ్ పాఠశాలలో మెహంది సంబరాలు ఘనంగా శనివారం నిర్వహించినారు. ఈ సందర్భంగా మన సాంస్కృతి, సాంప్రదాయాలను ఉపాధ్యాయ బృందం వివరించినారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తాళ్ల వేణు, ప్రిన్సిపాల్ గుమ్మల ఒడ్డెన్న, ఉపాధ్యాయ బృందం సహస్ర, అనిత తదితరులు పాల్గొన్నారు.

ముర్రు పాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కారం

నవతెలంగాణ-మద్నూర్

తల్లిపాల వారోత్సవాల్లో డోంగ్లి మండలంలోని సిర్పూర్ గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో అన్న ప్రాసన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిర్పూర్ అంగన్వాడి కేంద్ర టీచర్ అంజవ్వ మాట్లాడుతూ.. పుట్టిన గంటలోపే బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని ముర్రుపాలు పుట్టిన బిడ్డకు రోగనిరోధక శక్తిని పెంచుతుందని తెలిపారు. గర్భిణీలు బాలింతలు చిన్నారి పిల్లల తల్లులు అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు.


నూతన చైర్మన్‌ల మేనేజింగ్ డైరెక్టర్‌లతో సమావేశం


పుష్పగుచ్ఛం అందజేస్తున్న పలువురు

నవతెలంగాణ-కంఠేశ్వర్

సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆయన పరిధిలోకి వచ్చే వివిధ శాఖల నూతన చైర్మన్‌ల, మేనేజింగ్ డైరెక్టర్‌లతో సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మార్క్ఫెడ్ చైర్మన్ మారా గంగరెడ్డి పాల్గొన్నారు.

ఆందోళన వద్దు.. అర్హులందరికీ రుణమాఫీ


బ్యాంకులో వివరాలు అడిగి తెలసుకుంటున్న రైతులు

నవతెలంగాణ-ఎడపల్లి

రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయాధికారి సిద్ధి రామేశ్వరరావు అన్నారు. అర్హులందరికీ రుణమాఫీ అవుతుందని శనివారం తెలిపారు. ఎవరికైతే క్రాప్‌లోన్ రాలేదో అటువంటి రైతులు కలిసి ఆధార్ కార్డు ఇచ్చి వారి స్టేటస్ తెలుసుకోవాలని సూచించారు. ఎవరికైతే నో డేటా అని వస్తుందో అటువంటి వారు బ్యాంకు నుంచి స్టేట్మెంట్ తీసుకోవాలన్నారు. ఎవరికైతే రేషన్ కార్డు నిర్ధారణ చేయాలని, రుణ ఖాతా పేరు వేరు, ఆధార్ పేరు వేరు అని వస్తున్నాయో అటువంటి రైతులు దయచేసి ఒక వారం నుంచి 10 రోజుల వరకు ఆగవలసిందిగా కోరారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే మీ గ్రామాలకు వచ్చి ప్రత్యక్షంగా ఎంక్వయిరీ చేసి అటువంటి డబ్బులు క్రాప్‌లో జమ చేయనున్నట్టు తెలిపారు. కాబట్టి రైతులు సహనం వహించి ఒక వారం నుంచి పది రోజులు ఓపిక పట్టవలసిందిగా కోరారు. శనివారం సిండికేట్ బ్యాంకులో మేనేజర్‌ను వ్యవసాయ శాఖ అధికారి సిద్ధి రమేష్‌రావు మేనేజర్ కలిసి రైతులకు వివరించారు.

ధరణి పెండింగ్ దరఖాస్తులను

సత్వరమే పరిష్కరించాలి

- కమిషనర్ ఆదేశాల మేరకు
- మండల అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/కామారెడ్డి

ధరణి పెండింగ్ దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ సూచించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై శనివారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ధరణి సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా రూపొందించిన నూతన ఆర్ఓఆర్ ముసాయిదా బిల్లు-2024పై ప్రజల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించేందుకు సీసీఎల్ఏ వెబ్‌సైట్ www.ccla.telangana.gov.in ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా కమిషనర్ నవీన్ మిట్టల్ వెల్లడించారు. ఈ నెల 2వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఈ ముసాయిదా బిల్లుపై ప్రజలు ఎవరైనా సరే తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేయవచ్చని అన్నారు. సలహాలు, సూచనలను ఈ మెయిల్ (ror2024-rev@telangana.gov.in) ద్వారా తెలుపవచ్చని సూచించారు. పోస్ట్ ద్వారా కూడా 'ల్యాండ్ లీగల్ సెల్, సీసీఎల్ఏ కార్యాలయం, నాంపల్లి, స్టేషన్ రోడ్, అన్నపూర్ణ హోటల్ ఎదురుగా, ఆబిడ్స్, హైదరాబాద్ 500001' చిరునామాకు పంపించవచ్చని తెలిపారు.

అనంతరం ఆయా మండలాల తహసీల్దార్లకు ఇరు జిల్లాల కలెక్టర్‌లు కలెక్టర్ రాజీవ్ గాంధీ, ఆశిష్ సంగ్వాన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళికాబద్ధంగా పరిష్కరిం చాలని, సీసీఎల్ఏ కమిషనర్ సూచనల మేరకు వీలైనంత త్వరగా పెండెన్సీ పూర్తి చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, నిజామాబాద్, ఆర్మూర్ ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్, ఆయా మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.


నిజామాబాద్ సిటీ: వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్


కామారెడ్డి: వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

నిజాయితీని చాటుకున్న ట్రాఫిక్ కానిస్టేబుళ్లు

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా కేంద్రంలో తమ విధులను నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుళ్లు తమ నిజాయితీ చాటుకున్నారు. మోపాల్ మండలం కులాస్‌పూర్‌కు చెందిన మంజుల తన భర్తతో కలిసి శుక్రవారం సాయంత్రం నిజామాబాద్‌లోని తమ బంధువుల ఇంటికి వచ్చింది. నిఖిల్ సాయి చౌరస్తా వద్ద తన పర్సు పోగొట్టుకుంది. అయితే అక్కడే విధుల్లో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుళ్లు శేఖర్, ఫయాజ్, రాజుకు పర్స్ లభించింది. హెడ్కానిస్టేబుల్ స్వామిగౌడ్‌తో కలిసి వివరాలు ఆరా తీశారు. శనివారం ఉదయం ఏసీపీ నారాయణ చేతులమీదుగా పర్సును మహిళకు తిరిగి అప్పగించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి నారాయణ మాట్లాడుతూ.. బయటకు వెళ్లేటప్పుడు ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన ముఖ్యమైనవి అనుకున్నప్పుడు వాటిని జాగ్రత్తగా ఉంచుకోవడం వలన ఎలాంటి సమస్య ఉండదని, ఒకవేళ పోగొట్టుకొని దొరకకపోతే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. ముఖ్యమైన వస్తువులు ఉన్నప్పుడు వాటిని తప్పనిసరిగా జాగ్రత్త ఉండే విధంగా ప్రతి ఒక్కరూ చూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.


బాధితురాలికి బ్యాగును అందజేస్తున్న పోలీసులు

స్థానిక సంస్థల ఎన్నికల్లో

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా కమిటీ అధ్యక్షుడు కెంపుల నాగరాజు ఆధ్వర్యంలో శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు, కామారెడ్డి సభలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ మేరకు వెంటనే కుల గణన చేపట్టి, బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. అప్పుడే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో బీసీల ప్రాతినిత్యం పెరుగుతుందని, చట్టసభల్లోకి బీసీలు అధికంగా అడుగుపెట్టే అవకాశాలు ఏర్పడతాయని అన్నారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బొబ్బిలి నర్సయ్య, జిల్లా అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఏనుగందుల మురళీ, జిల్లా కార్యదర్శులు శివకుమార్ ముదిరాజ్, నరేందర్, సురేష్, బీసీ యువజన సంఘం జిల్లా ఇన్‌చార్జి శ్యాం, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నవాతే ప్రతాప్, ప్రధాన కార్యదర్శి తివిటి చైతన్య చంద్ర, జిల్లా అధికార ప్రతినిధి అమంద్ ప్రవీణ్ కుమార్, నగర కార్యదర్శి శివ, సభ్యులు, పాల్గొన్నారు.


అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న పలువురు

మూడవ రోజుకు చేరిన తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-వర్ని

ఉమ్మడి మండలాల్లో అంగన్వాడీ సెంటర్‌లలో తల్లి పాల వారోత్సవాలు మూడవ రోజుకు చేరాయి. సేవాలాల్ తండా అంగన్వాడీ టీచర్ మంగ తల్లి మొర్రు పాలపై ప్రత్యేక అవగాహనా చేశారు. పుట్టిన బిడ్డకు వెంటనే తల్లి మొర్రు పాలు పట్టాలని అప్పుడే పుట్టిన బిడ్డా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.

రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థి


చెపూర్ నిషాంత్

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణానికి చెందిన లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ జోనల్ చైర్మన్ చేపూర్ గణేష్ జయశ్రీ దంపతుల కుమారుడు చెపూర్ నిషాంత్ ఇటీవలే జరిగిన నీట్ పరీక్షలలో 856 స్టేట్ ర్యాంక్ సాధించినట్టు తెలిపారు. శనివారం లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ వ్యవస్థాపక అధ్యక్షులు గుజరాతి నివేదాను మాట్లాడుతూ.. పట్టణంలోని ఏకైక విద్యార్థి ఇంత గొప్ప ర్యాంక్ సాధించడం పట్టణానికే గర్వకారణం అని కొనియాడుతూ స్టూడెంట్స్ చిన్న వయసు నుండే క్రమశిక్షణతో మెలుగుతూ కష్టపడి చదివే అలవాటు చేసుకోవాలని తద్వారా అనుకున్న జాబ్ లను సులువుగా సాధించుకోవచ్చు అని కొనియాడుతూ నిషాంత్‌కి ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

- సీపీఐ(ఎంఎల్)

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చెయ్యాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా)నగర కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ ఉత్తర మండల తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను, వాగ్దానాలను వెంటనే అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. ఇళ్ల స్థలాలు లేని వారికి స్థలాలిచ్చి, ఇల్లు కట్టుకోవడానికి 10 లక్షల రూపాయలివ్వాలన్నారు. నగరంలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిరుపేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.గోదావరి, కే.సంధ్యారాణి పిడిఎస్‌యు, జిల్లా ప్రధానకార్యదర్శి కే.గణేష్, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు బి.లింగం, గీత, అమూల్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

స్వచ్ఛదనం, పచ్చదనంలో భాగస్వాములు కావాలి


సమావేశంలో మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-వర్ని(చందూర్)

మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల సోమవారం నుంచి 5 రోజుల పాటు కొనసాగే స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం కమిటీని సభ్యులను ప్రకటించారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ వనజ పద్మ మాట్లాడుతూ.. సోమవారం నుంచి 10 తేదీ వరకు రోజుకో జరిగే కార్యక్రమలను గ్రామ ప్రజాప్రతినిధులు, ఆశలు, మహిళా సంఘాలు, అంగన్వాడీ టీచర్స్, యువజన సంఘాలు పాల్గొని గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు.

కార్యాలయం ఇలాగే ఉంటదా..?


మాట్లాడుతున్న ఫారెస్ట్ రేంజ్ సీఐ

నవతెలంగాణ-వర్ని

ఉమ్మడి మండల ఫారెస్ట్ రేంజ్ సిఐగా సంజయ్‌గౌడ్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అటవీ శాఖ కార్యాలయం ప్రాంగణంను పరిశీలించారు. ప్రాంగణంలో చెత్త, చెదారంను తొలగించాలని సిబ్బందికి తెలిపారు. ప్రమాద కరమైన చెట్ల కొమ్మలు తొలగించి, కార్యాలయంను శుభ్రంగా ఉంచాలన్నారు. అటవీ ఆఫీస్ అంటే ఇలాగే ఉంటుందా అని ప్రశ్నించారు. ప్రాంగణం పూర్తిగా పిచ్చి మొక్కలు, చెట్ల ఆకులతో దుర్భరస్థితి ఉండటం సరి కాదన్నారు. కార్యాలయంలో కనీసం మరుగుదొడ్లు లేక పోవటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. చుట్టూ ప్రహరీగోడ కూడా కూలిపోవడానికి సిద్ధంగా ఉందని సిబ్బంది తెలిపారు. మొదటి రోజు పదవి బాధ్యతలో కార్యాలయం సమస్యలు సిఐకి తలనొప్పిగా మారింది.

బోరు పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని ఖానాపూర్ గ్రామంలో సెంట్రల్ వాటర్ బోర్డు స్కీం నిధుల ద్వారా కళ్యాణమండపం యందు బోరు పనులు ప్రారంభించినట్టు మాజీ సర్పంచ్ సింగిరెడ్డి మోహన్ శనివారం తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ, కారోబార్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసలు



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నగరంలోని శ్రీచైతన్య పాఠశాల గూపన్పల్లి బ్రాంచ్‌లో విద్యార్థుల అభినందన సభలో చదువుపై శ్రద్ధ కలిగి ప్రతిభ కనబరచిన విద్యార్థులను అభినందించారు. పాఠశాలలో బై వీక్లీ ఆబ్జెక్టివ్ టెస్ట్, స్టేట్ ఆబ్జెక్టివ్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ చూపించిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ, తృతీయ ప్రశంస ధ్రువపత్రాలు వారి తల్లిదండ్రుల సమక్షంలో ప్రిన్సిపాల్ విద్యార్థులకు ఇచ్చి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హుస్సేన్, డీన్ ఈశ్వర్, సి బ్యాచ్ ఇన్ చార్జ్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటాలి


మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-లింగంపేట్

త్వరలో రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సత్తా చాటాలని జిల్లా నాయకులు రవీంద్ర రావు లింగారావులు కార్యకర్తలకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని రామాలయంలో కార్య కర్తల సమావేశం నిర్వహించారు. త్వరలో జరగనున్నటువంటి స్థానిక సంస్థ ఎన్నికల్లో భారతీయ జన తా పార్టీ తమ సత్తా చాటాలని కార్యకర్తలు నాయకులు ఇప్పటినుండే ఎన్నికలకు సిద్ధం కావాలని ఆయ న సూచించారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు మాసుల శ్రీనివాస్ భారత జనతా పార్టీ నాయకులు బొల్లారం సాయిలు చేపూరి పోశెట్టి దత్తు రాములు రామచందర్ క్రాంతి వంశీ పాటు ఆయా గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు ఉన్నారు.

సైడ్‌వాల్ మరమ్మతు చేయాలి



నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం ప్రధాన కాలువ సైడ్ వాల్ ను మాజీ జెడ్పిటిసి సభ్యుడు మనోహర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచారం ప్రాజెక్టు అతి త్వరలో పూర్తిగా నిండే అవకాశం ఉందని ప్రాజెక్టు నిండిన అనంతరం ప్రధాన కాలువ ద్వారా నీరు నీటిని దిగువకు వదలడం జరుగుతుందని ఆ నీళ్ల ప్రవహించే సైడ్ వాల్ కూలిపోవడంతో మిగతా భాగం కూడా పడిపోయే ప్రమాదం ఉందని ఉన్న సైడ్ వాళ్ళను మరమ్మతు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు తెలియపరచినట్లు ఆయన తెలిపారు. ఈ విషయం స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు దృష్టికి తీసుకెళ్లనునున్నట్లు ఆయన తెలిపారు.

పకడ్బందీగా నిర్వహిస్తేనే స్వచ్ఛదనం-పచ్చదనం సాధ్యం



బిచ్కుంద: మాట్లాడుతున్న అధికారులు

- సిబ్బందికి సూచించిన అధికారులు

నవతెలంగాణ-విలేకరులబృందం

నిర్ధారించుకున్న లక్ష్యాలు చేరేందుకు పకడ్బందీగా పనులు చేపడితేనే స్వచ్ఛదనం-పచ్చదనం సాధ్యమవుతుందని అధికారులు సిబ్బందికి సూచించారు. దీంట్లో భాగంగా ఈ నెల 5వ తేదీ నుంచి చేపట్టనున్న వివిధ కార్యక్రమాలపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా శనివారం పలు మండలాల్లో సమావేశాలు నిర్వహించి దిశానిర్దేశం చేశారు.

ఎల్లారెడ్డి : పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మి ఆధ్వర్యంలో వివిధ గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు,గ్రామ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించినట్లు ఎంపిఓ ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి, మర్కల్ నందు న్యాయ చైతన్య సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కామారెడ్డి జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ డాక్టర్ సి హెచ్ వి ఆర్ ఆర్ వరప్రసాద్, సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ టి నాగరాణి విచ్చేశారు. అతిథులు మాట్లాడుతూ లోక్ అదాలత్ పనితీరును, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సేవలను, రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆర్ ఉదయని, శ్రావణి అధ్యాపక బృందము న్యాయ సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

లింగంపేట్ : ఈనెల 5 నుండి తొమ్మిదవ తేదీ వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి రాజు సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఐదు రోజుల పాటు చేపట్టాల్సిన కార్యక్రమాలు చర్చించారు. ఆయా శాఖలకు చెందిన అధికారులు స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో నరేష్ ఎంపిఓ మలహరి గ్రామపంచాయతీ కార్యదర్శులు ఆయా శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పిట్లం : మండలంలో ఈనెల 5 నుండి నిర్వహించే స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ను విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి లక్ష్మి ప్రసన్న అన్నారు. శనివారం మండల పరిషద్ కార్యాలయం లో మండల ప్రత్యేక అధికారిని లక్ష్మీ ప్రసన్న అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ వేణుగోపాల్ ఐదు రోజులపాటు నిర్వహించే కార్యక్రమాలను వెల్లడించారు. కార్యక్రమంలో వ్యవసాయ , పంచాయతీ రాజ్ , ఆర్డబ్ల్యూఎస్ , ఇరిగేషన్ , విద్యుత్తు , మెడికల్ , ఈజీఎస్ శాఖల అధికారులతో పాటు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు

సదాశివనగర్ : మండల ప్రత్యేక అధికారి సతీష్ యాదవ్ అధ్యక్షతన మండల స్థాయి అధికారులకు పంచాయతీ కార్యదర్శులకు గ్రామ సంఘం అధ్యక్షులకు ఆశా కార్యకర్తలకు స్వచ్ఛదనం, పచ్చదనంలో చేపట్టే కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్ బాబు మిషన్ భగీరథ , తాసిల్దార్ గంగాసాగర్ గా ఎంపీఓ సురేందర్ రెడ్డి, ఎంఈఓ యోసఫ్, శ్రీధర్‌రెడ్డి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, పీఆర్ఏఈ, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రజాపతి , పంచాయతీ కార్యదర్శులు ఆశా కార్యకర్తలు గ్రామ సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు

పచ్చదనం కార్యక్రమాలపై అవగాహన కల్పించిన కలెక్టర్

కామారెడ్డి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జిల్లా సమైక్య సమావేశానికి విచ్చేసి మహిళా శక్తి కార్యక్రమాల పైన స్వచ్ఛదానం, పచ్చదనం కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ప్రతి మహిళ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని అభివృద్ధి కావాలని పేర్కొన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో ప్రతి మహిళా సంఘ సభ్యురాలు 5వ తారీఖు నుండి 9వ తారీకు వరకు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సురేందర్, డిపిఓ శ్రీనివాస్, అదనపు డి ఆర్ డి ఓ , మురళీకృష్ణ, వెటర్నరీ డాక్టర్, డీపీఎంలు రవీందర్రావు, సుధాకర్, రమేష్ బాబు,శ్రీనిధి సంబంధించి జోనల్ మేనేజర్ కిషోర్, వకుల, ఏపిఎంలు, జిల్లా సమైక్య ఆదక్షులు రాజమని, మండల సమైక్య ప్రతినిధులు పాల్గొన్నారు.

దోమకొండ : బీబీపేట్ మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి నిత్యానందు, ఎంపీడీఓ పూర్ణ చందు ఆధ్వర్యంలో స్వచ్ఛ ధనం పచ్చ ధనం కార్యక్రమం పై పంచాయతీ కార్యదర్శిలు, అధికారులతో సమావేశం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీవో కృష్ణ, పంచాయతీ కార్యదర్శి లు, అఖిల, రాజ శేఖర్ అధికారులు ఉన్నారు.

దోమకొండ మండల ప్రత్యేక అధికారి భాగ్య లక్ష్మి, ఇంచార్జ్ ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిలు, అధికారులతో సమావేశం నిర్వహించి చేపట్టాల్సిన కార్యక్రమాలపై సూచనలు ఇచ్చారు. కార్యక్రమం లో తహసీల్దార్ సంజయ్ రావు,పంచాయతీ కార్యదర్శి లు ఉన్నారు.

మద్నూర్ : ఆగస్టు 5 నుంచి మద్నూరు ఉమ్మడి మండలంలో ప్రారంభమయ్యే స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలను ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో సంబంధిత శాఖల అధికారులు కలిసి విజయవంతం చేయాలని ఎంపీడీవో రాణి, ఎంపీఓ వెంకట నరసయ్య సూచనలు చేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం స్వచ్ఛతనం, పచ్చదనం కార్యక్రమాలపై రోజు వారి నిర్దిష్ట కార్యక్రమాల విజయవంతం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఎండి ముజీబ్, డోంగ్లి మండల తహసీల్దార్ రేణుక చౌహన్, ఉపాధి హామీ ప్రోగ్రాం అధికారి పద్మ, ఇరు మండలాల తహసీల్దార్, ఎంపీడీవో, ఎంపీవో, పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

బిచ్కుంద: స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని పక్కా ప్రాణాళికతో నిర్వహించి ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బాన్సువాడ డిఎల్ పీఓ నాగరాజు అన్నారు. బిచ్కుంద మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మండలంలోని అధికారులతో స్వచ్ఛతనం, పచ్చదనం కార్యక్రమంపై సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో గోపాలకృష్ణ, తాహసిల్దార్ సురేష్, ఎంపీ ఓ అబ్బగౌడ్, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, గ్రామ కార్యదర్శులు, ఆరోగ్య, ఐకెపి, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీడీవోని కలిసిన మాజీ సర్పంచులు

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ మండలం మాజీ సర్పంచులు శనివారం ఇంచార్జ్ ఎంపీడీవో, ఎంపీఓ రాజ్ కిరణ్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు సర్పంచ్ పదవి కాలం సమయంలో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించాలని ఎంపీడీవోని కోరారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి నిధులు మంజూరు కాగానే బిల్లులు అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎంపీడీవో ని కలిసిన వారిలో మండల మాజీ సర్పంచులు వేణు, రమేష్, పోతిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూరు మండల ప్రజలు దోమల బారిన పడి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల బారిన నుండి కాపాడాలని మండల బిజెపి ఆధ్వర్యంలో అధ్యక్షులు రమేష్ ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డికి శనివారం వినతి పత్రం అందజేశారు. మండలంలోని అన్ని గ్రామాలలో దోమల నివారణ కొరకు చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు. అంతకుముందు గాంధారి మండలం నుండి బదిలీపై భిక్కనూరు మండలానికి వచ్చిన ఎంపీ ఓ, ఇంచార్జ్ ఎంపీడీవో గా పదవి బాధ్యతలు చేపట్టినందుకు బిజెపి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నాగర్తి నరేందర్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షులు మాలె లక్ష్మి ప్రధాన కార్యదర్శి అత్తేల్లి తిరుమలేష్, శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు సందుగారి జైపాల్ రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు రాకేష్, కర్నాల అజయ్, కర్నాల భాను, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూంపల్లికి ప్రత్యేకాధికారిని నియమించాలి


వినతి పత్రం అందజేస్తున్న పలువురు

నవతెలంగాణ-సదాశివనగర్

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామపంచాయతీకి ప్రత్యేక అధికారిని నియమించాలని మండల పంచాయత్ అధికారి సురేందర్ రెడ్డిని మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు వినతి పత్రం అందజేశారు. గత నెల రోజులుగా గ్రామ పంచాయతీకి ప్రత్యేక అధికారి లేకపోవడం వల్ల సమస్యలు పేరుకపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యేక అధికారి బదిలీ చేసినప్పటికిని తిరిగి మరో అధికారిని నియమించడంలో నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మరో అధికారిని నియమించాలన్నారు. ఈ సందర్భంగా మండల పంచాయతీ అధికారిని మీరు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లలేకపోయారని నిలదీశారు. గ్రామంలో ప్రత్యేక అధికారి లేకపోవడం వల్ల పారిశుద్ధ్య పనులు పడకేశాయని ఆయన ఆరోపించారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తర్వాతే

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

- జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ నేత


మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

బీసీల కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ నేత డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వరంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన దీక్ష నిర్వహించారు. గతంలో ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కామారెడ్డి జిల్లా కేంద్రంలో మాట ఇచ్చినట్టుగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. బీసీల కుల గణనకు సంబంధించి అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీవో నెంబర్ 26 జారీ చేసినప్పటికిని పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఇతర కారణాలవల్ల కుల గణన చేపట్టలేదని, కాబట్టి వెంటనే కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి దానికి రక్షణ కల్పించే విధంగా మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా వచ్చిన 9వ షెడ్యూల్లో చేర్చి బిసి రిజర్వేషన్‌కు రక్షణ కల్పించాలని అన్నారు. 73, 74వ రాజ్యాంగ సవరణ ద్వారా వచ్చిన ఆర్టికల్ 243 ప్రకారం కులగణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికలైన గ్రామపంచాయతీ, మునిసిపాలిటీ, జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు 42 శాతం రిజర్వేషన్ అమలుపరిచిన తర్వాతనే నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంఘం అధ్యక్షులు రాజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బొమ్మెర రాజయ్య, కామారెడ్డి అసెంబ్లీ ఇన్చార్జి తుమ్మ మచ్చందర్, మహిళా అధ్యక్షురాలు మంజుల, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ సిరిగాద రాజేందర్, రామారెడ్డి యూత్ అధ్యక్షులు ఇర్ఫాన్, దోమకొండ యూత్ ప్రధాన కార్యదర్శి పుల్ల గంగాధర్, రామారెడ్డి ఇంచార్జ్ అంకం బాలకిషన్ వివిధ మండలాల నుంచి బీసీ నాయకులు పాల్గొన్నారు.

పరిశుభ్రత కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి


మాట్లాడుతున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగాధర్

నవతెలంగాణ-నిజాంసాగర్

ప్రభుత్వం పరిశుభ్రత కోసం ప్రత్యేక దృష్టి సారించిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగాధర్ అన్నారు. శనివారం ఎంపీడీవో అధ్యక్షతన స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమం పై మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 5వ తేదీ నుంచి ఐదు రోజులపాటు గ్రామాలలో, పట్టణాల్లో శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా పాలన అధికారి ఆదేశాలు జారీ చేశాడని ఆయన అన్నారు. వర్షాల కారణంగా అస్తవ్యస్తంగా మారిన గ్రామాలను పరిశుభ్రత వైపు తీసుకెళ్లేందుకు అందరూ ప్రత్యేక దృష్టి సారించాలని. పారిశుద్ధ్య లోపంతో ప్రజారోగ్యంపై పడుతున్న ప్రభావాన్ని నివారించాలని ఇందులో భాగంగా ప్రతి పల్లెలో స్వచ్ఛాధనం.. పచ్చదనం పేరిట ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈనెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఐదు రోజుల పాటు చేపట్టే ఈ కార్యక్రమాలకు సంబంధించిన కార్యాచరణ అధికారులకు వివరించారు. తొలి రోజున గ్రామ వార్డుల్లో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి వీటి ఆధ్వర్యంలో రోజువారీగా వివిధ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. శుభ్రత తో పాటు మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమాలు అన్నిటికీ కూడా ఉన్నత ఉన్నత అధికారులతో పాటు ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి అనిత మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అక్షర స్కూల్లో ఘనంగా బోనాలు ఉత్సవం


నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అక్షర హైస్కూల్లో శనివారం ఘనంగా ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షర స్కూల్లో గత కొన్ని సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం బోనాల ఉత్సవాన్ని పండుగలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పోతరాజులు, అమ్మవారి వేషా దారుణంలో సూపర్ లను ఆకర్షించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఆటపాటలతో కేరింతలతో పాఠశాల ఆవరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.



వివిధ వేశదారణలో చిన్నారులు

రైతు బీమా దరఖాస్తుకు మూడు రోజులే గడువు


వ్యవసాధికారి రాజు

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ ఉమ్మడి మండలంలోని మద్నూర్ డోంగ్లి మండలాల పరిధిలోగల రైతు బీమా పథకానికి అమలు చేసుకోలేని రైతులంతా జూన్ 28, 2024 వరకు కొత్త పట్టా పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమా పథకానికి ఈనెల 5వ తేదీ లోపు ఆయా గ్రామాల ఏఈఓ ల వద్ద రైతు బీమా కు సంబంధించిన పత్రాలు అందజేయాలని మద్నూర్ ఉమ్మడి మండల వ్యవసాయ అధికారి రాజు ఒక ప్రకటనలో రైతులను కోరారు. శనివారం నాడు ఈ పథకం అమలు కోసం వ్యవసాయ అధికారి ఇరు మండలాల పరిధిలోని పలు గ్రామాలను సందర్శించి రైతు బీమా పథకం అమలు తెలియజేశారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉత్సవ ర్యాలీ

నవతెలంగాణ-డోంగ్లి(మద్నూర్)

ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ డోంగ్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ నాయకులు షేకాపూర్ తుకారాం మాట్లాడుతూ 30 ఏళ్ల పోరాట ఫలితమే సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం సంతోషకరమని అన్నారు. మాదిగ ఉపకులాలకు సుప్రీంకోర్టు తీర్పు న్యాయ ఫలితమని పేర్కొన్నారు. ఈ ఉత్సవ ర్యాలీలో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


మృతి చెందిన సత్యం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని జంగంపల్లి గ్రామంలో 44వ జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గ్రామానికి చెందిన సత్యం (38) అక్కడికక్కడే మరణించాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సత్యం జాతీయ రహదారిపై రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించగా విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయి కుమార్ తెలిపారు.

ఫిట్స్‌తో పడిపోయిన వ్యక్తిని కాపాడిన పోలీసులు



ఫిట్స్ వచ్చిన వ్యక్తిని ఆస్పత్రికి తరలిస్తున్న పలువురు


నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామ శివారులో శుక్రవారం అర్ధరాత్రి మద్యం మత్తులో ఫిట్స్‌తో బాబు అనే వ్యక్తి కింద పడిపోయాడు. సమాచారం అందుకున్న బ్లూ కోల్ట్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని 108 సమాచారం అందించి అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అర్ధరాత్రి సమయంలో సకాలంలో స్పందించి బాబు ప్రాణాలు కాపాడిన బ్లూ కోల్ట్ పోలీసులు అశోక్, రాజా గౌడ్ పోలీసులకు కుటుంబీకులు ధన్యవాదాలు తెలిపారు.

అర్ధరాత్రి వ్యక్తిని ఇంటికి చేర్చిన పోలీసులు

భిక్కనూర్ మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన రాహుల్ అర్ధరాత్రి మద్యం మత్తులో ద్విచక్ర వాహనం నడుపుతూ దారితప్పగా 100కు డయల్ చేశారు. స్పందించిన పోలీస్ పెట్రోలింగ్ కార్ వాహనం రాహుల్ ఉన్న ప్రదేశాన్ని లోకేషన్ ద్వారా ట్రేస్ చేసి పెట్రోలింగ్ వాహనంలో తీసుకెళ్లి రాహుల్ ఇంటి వద్ద పోలీసులు దించారు. సమయస్ఫూర్తితో దారితప్పిన వ్యక్తి రాహుల్ ను ఇంట్లో దించినందుకు కుటుంబీకులు పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

పిట్లం ఎస్సైగా రాజు



నవతెలంగాణ-పిట్లం

మండల పిఎస్‌కు నూతన ఎస్సైగా రాజు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. సదాశివ్ నగర్ మండల పిఎస్ నుండి బదిలీపై వచ్చారు. మండల పిఎస్ లో విధులు నిర్వహించిన నిరేష్ సిద్దిపేట్ జిల్లా చేర్యాల పిఎస్ కు బదిలీపై వెళ్లారు. నూతన ఎస్సై మాట్లాడుతూ మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి , శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లింబాద్రి , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు వర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, భాగిర్థిపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాలికలకు ఉమెన్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ (వర్డ్) ఆధ్వర్యంలో కిశోర, బాల బాలికలకు అనగా 8,9,10 తరగతుల బాలికలకు విడి, విడిగా కౌమార దశ శిక్షణ లో బాగంగా కౌమార దశలో జరిగే మార్పులు, శారీరక , మానసిక, సామాజిక మార్పులు , వ్యక్తిగత పరిశుభ్రత, ఋతు చక్రం గురించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్డ్ సంస్థ కామారెడ్డి డివిజన్ మానిటరింగ్ కో ఆర్డినేటర్ రాణి, సిసి వంశీకృష్ణ , ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-ముప్కాల్



ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన బోట్ల రవి ఇటీవల ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ముప్కాల్ తాజా మాజీ ఎంపీటీసీ సభ్యురాలు నాయకుడు పద్మ-కిషన్ దంపతులు శనివారం రోజు ఉదయం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా నిన్నటి రోజున అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందిన దోమకొండ బాలమ్మ కుటుంబానికి సైతం అండగా రూ.5 వేల రూపాయలను అందజేశారు. కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపీటీసీ సభ్యులు పెంటు గంగాధర్, కళ్ళు స్వామి, దాయనంద్, సాగర్ తదితరులు ఉన్నారు.

హాస్టల్ విద్యార్థుల సౌకర్యార్థం ఫ్యాన్‌ల వితరణ

నవతెలంగాణ-బోధన్



బోధన్ పట్టణంలోని ఎస్సీ హాస్టల్ విద్యార్థుల సౌకర్యార్థం కొత్తపల్లి శ్రీకాంత్, సవిత దంపతులు వారి పెళ్లిరోజు సందర్భంగా శనివారం మూడు ఫ్యాన్లను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్లో ఉండి చదువుకునే విద్యార్థులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో తమ వంతు సహాయంగా ఫ్యాన్లను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవా ప్రెసిడెంట్ సుబ్బారావు , సెక్రెటరీ పోశెట్టి, ట్రెజరర్ శ్రీకాంత్ ,జోన్ చైర్మన్ కె కవిత, మంజూష, వెంకటలక్ష్మి, గోపాలకృష్ణ, మేరీ, వసతి గృహం సంక్షేమ అధికారి ఏ నవీన్ ,వసతి గృహ సిబ్బంది . పాల్గొన్నారు.

రాష్ట్ర అధ్యక్షులు సంజీవ్ కుమార్ మృతి తీరని లోటు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సాంకేతిక సహాయకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంజీవ్ కుమార్ అకాల మరణం అందరికీ తీరని లోటని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయ గౌడ్ అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ శనివారం మండల కేంద్రంలో సంజీవ్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు.

హామీల అమల్లో కాంగ్రెస్ విఫలం

నవతెలంగాణ-ఆర్మూర్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయడంలో విఫలమైందని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి బి దేవారం సబ్ డివిజన్ కార్యదర్శి కిషన్ అన్నారు. ఈ నెల 8వ తేదీ వరకు ఆందోళనలు చేపడుతున్నట్టు తెలిపారు. పట్టణంలోని కుమార్ నారాయణ భవన్ లో గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఆరు గ్యారెంటీలతో పాటు ఇతర హామీలను అమలు చేయకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చవిచూడాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేఖర్, ఠాకూర్, రాజన్న ,నరేంధర్, పద్మ, అనిల్ ,గంగాధర్, సునీత, లక్ష్మీ , నజీర్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రు పాలు తాగించాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లి మండల కేంద్రంలోని నడిపల్లి,కోరట్ పల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రలలో శనివారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నడిపల్లి గ్రామ పంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శి నిట్టు కిషన్ రావు,అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది వి. సుశీల, టి భాగ్యలక్ష్మి, అమినా బేగం, ఖతీజ, ఆరోగ్య సిబ్బంది. డాక్టర్, వినిత్, ఎఎన్ ఎం సుజాత, అంగన్వాడీ కార్యకర్తలు,అశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 5న స్పాట్ అడ్మిషన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

టీజీ టిడబ్లుయూఆర్ జే సి బాలికల పాఠశాల ఇందల్ వాయి లో ఖాళీలను బట్టి రిజర్వేషన్ ప్రకారం 8, 9 తరగతులలో స్పాట్ అడ్మిషన్లు చేపట్టనున్నట్టు పాఠశాల బాధ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు సోమవారం 5న ఉదయం 10 గంటలకు జిరాక్స్ కాపీతో అసలైన పత్రాలను తీసుకురావాలని, మరింత సమాచారం కోసం ఫోన్ నెంబర్ 6300755249,9949685415 సంప్రదించాలని సూచించారు.

గుంతలను పూడ్చిన సిబ్బంది

నవతెలంగాణ-వర్ని

మండల కేంద్రం నుంచి పాత వర్ని వెళ్లే రహదారిపై బురద గుంతలు ఏర్పడటంతో పంచాయతీ కార్యదర్శి సాయిలు, సిబ్బంది స్పందించి బురద గుంతలు ఉన్న చోట మొరంతో పూడ్చివేశారు. పాత వర్నికి వెళ్లే రహదారులకు, వాహనాలకు ఇబ్బంది లేకుండా రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టినారు దీంతో వాహదారులు సంతృప్తి వ్యక్తం చేసినారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్ కౌన్సిల్ సభ్యులు శనివారం సన్మానించారు. మండలంలోని బ్రహ్మణపల్లి గ్రామం నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు కొప్పు రాజేందర్ జిల్లా సెక్రెటరీ సురబిర్యాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్యారంటీలకు, డిక్లరేషన్లకు బడ్జెట్‌లో కేటాయింపులు గాడిద గుడ్డే

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎట్లా ఉంది అంటే అరచేతిలో వైకుంఠం చూపెట్టి యావత్ తెలంగాణ ప్రజల కళ్ళలో కారం కొట్టిందని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారయణ విమర్శించారు. శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆరు గ్యారంటీలు, ఐదు డిక్లరేషన్ల, 420 హామీలతో అధికారంలోకి వచ్చి 100 రోజుల్లో అమలుచేస్తానన్నా హామీలకు పెద్ద గాడిద గుడ్డు పెట్టింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఇందిరమ్మ రాజ్యస్థాపన అంటు ప్రజలను నయ వంచన గురి చేసిందని,కాంగ్రెస్ గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజలకు ఈ బడ్జెట్ వల్ల ఒరిగింది ఏమి లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు పదే, పదే ఇందిరమ్మ రాజ్యస్థాపన అంటే 1975 లో ఇందిరమ్మ పాలనలో తీసుకొచ్చిన ఎమర్జెన్సీ తెలంగాణలో తెస్తారెమో అని అనుమానం వస్తుందని రాష్ట్ర పరిస్థితులు చుస్తే గత ప్రభుత్వమే అప్పుల కుప్ప చేసిందంటే ఇప్పుడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అదే తోవలో పోతుందని చివరికి ఆర్థిక సంక్షోభం ఈ రాష్ట్రంలో వస్తుందా అని భయమేస్తుందని అన్నారు.

మహిళలు చైతన్య వంతులు కావాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మహిళలను నిరంతరం సమాజంలో అసమానతలకు వివక్షతను, లైంగిక వేధింపులకు , అత్యాచారాలకు, చివరికి హత్యలకు గురైతూనే ఉన్నారని, వివక్షత లేని సమాజానికై, మహిళా హక్కుల రక్షణకై పీవోడబ్ల్యూ పోరాడుతునే ఉందని ఆ సంఘ నాయకురాలు సుప్రియ అన్నారు. శనివారం డిచ్‌పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుప్రియ మాట్లాడుతూ ఆదివారం ప్రగతిశీల మహిళా సంఘం పిఒడబ్ల్యు నిజామాబాద్ డివిజన్ 7వ మహాసభను మోపాల్ మండల కేంద్రంలో జరుపుతున్నామని వారు అన్నారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పిట్ల సరిత, జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణలు హాజరవుతు న్నారని, ఈ సభకు అధిక సంఖ్యలో మహిళలు హాజరుకావాలని సుప్రియ కోరారు. ఈ సమావేశంలో శైలజ, రజిత, సుప్రియ, నర్సవ్వ, సుమలత, లాస్య తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం, పచ్చదనంతో సీజనల్ సమస్యల పరిష్కారం

- జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సాయగౌడ్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

సీజనల్ సమస్యల పరిష్కారానికే స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమం చేపట్టనున్నట్టు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సాయ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్ఛదనం అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సాయగౌడ్ మాట్లాడారు. 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టబోతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా రోజువారి కార్యక్రమాల వివరాలను వివరించారు. తొలి రోజు గ్రామ సభ నిర్వహించి ఈ కార్యక్రమం యొక్క ఆవశ్యకతను అందరికీ అర్థమయ్యేలా వివరించాలని, అనంతరం ర్యాలీ నిర్వహించాలని తెలిపారు. అనంతరం శ్రమదాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. రెండవ రోజు త్రాగునీరు, వర్షపు నీరు సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సంబంధిత చర్యలు తీసుకోవాలన్నారు. మూడవరోజు మొరుగునీటి కాలువలు, గుంతలు నీటి నిల్వ ప్రదేశాల సంరక్షణ ద్వారా వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నాలుగవ రోజు సీజనల్ వ్యాధులు, ఆరోగ్య పరిరక్షణ అన్న అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించాలన్నారు. ఐదవ రోజు ప్రభుత్వ సంస్థలు, గ్రామంలోని ప్రధాన బహిరంగ ప్రదేశాల్లో శుభ్రతకై చర్యలు తీసుకోవాలని, ఇందుకు గ్రామంలోని మహిళలు, యువజన సంఘాలు, పౌరులు అందరి సహాయ సహకారాలు తీసుకొని గ్రామాన్ని పరిశుభ్రంగా మార్చేందుకు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి సదాశివ్, మండల విద్యాధికారి ఆంధ్రయ్య మండల వ్యవసాయ శాఖ అధికారి, ఐకెపి ఎపీఎం కుంట గంగాధర్, ఉపాధి హామీ ఏపీవో విద్యానంద్, మండల పశువైద్యాధికారి రాజశేఖర్, అన్ని శాఖల అధికారులు, మహిళా సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వర్ని : మండలంలో ఎంపీడీఓ కార్యాలయంలో ఏపిడి, డిఆర్‌డిఏ రవీందర్ వర్ని మండల ప్రత్యేక అధికారి శనివారం పంచాయతీ ప్రత్యేక అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి స్వచ్ఛదనం, పచ్ఛదనంపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. కార్యక్రమం లో ఎంపీడీఓ రాజేశ్వర్, తహసీల్దార్ సాయిలు, ఏ పి ఓ తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్ : మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి మహమ్మద్ ముజాఫరోద్దీన్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు స్వచ్ఛదనం పచ్ఛదనంలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో యం.డి. గౌస్ మోహిమొద్దీన్. అంగన్ వాడి సూపర్ వైజర్ మాధవి, పశు సంవర్ధక శాఖ అధికారి గౌతమ్ రాజ్, ఐకేపీ ఏపీఎం ప్రసాద్ రావు, పంచాయతీ రాజ్ అధికారులు గౌతమి, రాజ్యలక్ష్మి హన్మాండ్లు, నగేష్, విఙ్ఞేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మోపాల్ : మండల కేంద్రంలో గల రైతు వేదికలో పచ్ఛదనం స్వచ్ఛధనం కార్యక్రమంపై మండల స్పెషల్ ఆఫీసర్ సురేష్ కుమార్, ఎంపీడీవో రాములు మండలంలోని అధికారులకు స్వచ్ఛదనం, పచ్ఛదనంలో చేపట్టాల్సిన పనులపై సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీఓ కిరణ్ కుమార్, కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది ,అంగన్వాడీ టీచర్లు ,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

రెంజల్ : మండల పరిషత్ కార్యాలయంలో జీపీకార్యదర్శులతో ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు, మొక్కలు నాటే కార్యక్రమాలను ముమ్మరం చేయాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఎంపీ ఓ రఫీ హైమద్, ఎంఈఓ గణేష్ రావు, ఏపీఎం చిన్నయ్య, ఆరోగ్య విస్తీర్ణ అధికారి కరిపి రవీందర్, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం పరిశుభ్రత పై సన్నాహక సమావేశం

బాల్కొండ : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛధనం- పచ్ఛదనం పరిశుభ్రత పై సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ గంగ మోహన్, పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి : గ్రామ పంచాయతీలో ఈ నేలా 05 నుండి 09 వరకు నిర్వహించే స్వచ్ఛదనం- పచ్ఛదనం కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని అర్ డబ్లు ఎస్ ఏఈ , గ్రామ ప్రత్యేక అధికారి దీప్ చంద్, ఎంపిడిఓ అనంత్ రావు లు సూచించారు. శనివారం ఇందల్ వాయి మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి,గన్నరం , నల్లవెల్లి గ్రామ పంచాయతీలలో గ్రామస్తులతో అవగాహన సదస్సు నిర్వహించారు. సమావేశంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ దర్పల్లి ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్,కరోబర్ నరేందర్, విడిసి సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి : ప్రభుత్వం ఈనెల 5 ఆగస్టు నుండి 9 ఆగస్టు వరకు చేపట్టనున్న స్వచందనం పచ్ఛదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు శనివారం మండల కేంద్రములో రైతు వేదికలో మండల స్థాయి అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఎంపిడిఓ బాలకృష్ణ ఏర్పాటు చేశారు. సమావేశానికి అధ్యక్షతనగా మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ పాల్గొని ప్రభుత్వం నిర్దేశించిన విధంగా కార్యక్రమాన్ని ఎలా చేస్తే బాగుంటుందనే విషయాలపై చేర్చారు. కార్యక్రమంలో ఇంచార్జ్ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్,వైద్యాధికారి మౌనిక,అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులు,ఏపియం సునీత, తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : స్వచ్ఛదనం పచ్ఛదనం పగడ్బందీగా చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి తిరుమల ప్రసాద్ శనివారం అన్నారు. మండల కేంద్రంలోని అరుంధతి ఫంక్షన్ హాల్ లో గ్రామస్థాయి అధికారులచే మండల స్థాయి అధికారులతో కన్వర్జెన్సీ సమావేశాన్ని మండల ప్రత్యేక అధికారి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సతీష్ కుమార్, ఎంపీ ఓ యూసుఫ్ ఖాన్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లిలో మాట్లాడుతున్న జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సాయగౌడ్

చెత్త రహిత గ్రామాలను తీర్చిదిద్దండి

- స్వచ్ఛతనం పచ్ఛదనం సమర్థవంతంగా చేపట్టాలి
- జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వం ఆగస్టు 4వ తేదీ నుండి నిర్వహిస్తున్న స్వచ్ఛదనం - పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా గ్రామాలను చెత్తరహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా పంచాయతీ అధికారి ,బోధన్ మండల ప్రత్యేక అధికారి తరుణ్ కుమార్ అన్నారు. శనివారం బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రత్యేక అధికారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛదనం - పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. అందులో భాగంగా స్థానిక యువతను, మాజీ ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసి అవగాహన ర్యాలీ నిర్వహించాలని సూచించారు. కాలనీలలో సమస్యలు ఎక్కువ ఉన్నచోట పర్యటించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు . అలాగే ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి అందులో గ్రామ ప్రత్యేక అధికారి , పంచాయతీ సెక్రెటరీ, వైద్య సిబ్బంది, గ్రామ సమాఖ్య మహిళా సభ్యులను, పాఠశాల హెచ్‌ఎంను భాగస్వామ్యం చేసి ఈ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో పరిశుభ్రత, తడి చెత్త , పొడి చెత్త పై గ్రామస్తులకు అవగాహన కల్పించాలని, సేకరించిన చెత్తతో సేంద్రీయ ఎరుగును తయారు చేయాలని సూచించారు .అలాగే విద్యార్థులకు వ్యాసరచన పోటీలు , ఉపన్యాస పోటీలు నిర్వహించలన్నారు. అంతే కాకుండా ప్లాస్టిక్ వలన కలిగే దుష్పరిణామాలను వివరించి, ప్లాస్టిక్ నిరోధానికి అవగాహన కల్పించాలన్నారు .రెండవ రోజు తాగునీటి ట్యాంకుల క్లోరినేషన్, నీటి నాణ్యత పరీక్షలు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి డిఎల్పిఓ మధుకర్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పంచాయతీ అధికారి తరుణ్‌కుమార్

చెరువులపై పూర్తి హక్కులు గంగపుత్రులకే ఉండాలి

- ఫిషరీస్ కార్పోరేషన్ చైర్మన్ ను కలిసిన జిల్లా గంగపుత్ర నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

చెరువులపై పూర్తి హక్కులు గంగపుత్రులకే ఉండాలి అని కోరుతూ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ సాయికుమార్ కు హైదరాబాద్ లోని మత్స్య భవన్ లో నిజామాబాద్ జిల్లా గంగపుత్ర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పల్లికొండ అన్నయ్య ఆధ్వర్యంలో శనివారం కలిసి విన్నవించారు. మొదట రాష్ట్ర ఫిషరీస్ కార్పోరేషన్ చైర్మన్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మెట్టు సాయికుమార్ ను శాలువా, పూల బొకే తో ఘనంగా సన్మానించారు. తరువాత గంగపుత్రులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన ముందు ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ లో నాణ్యమైన చేప పిల్లల ను పంపిణీ చేయాలని,అర్సపల్లి లో గల మత్స్యశాఖ కార్యాలయం దగ్గర గల స్థలం లో హెూల్ సేల్ చేపల మార్కెట్ నిర్మాణానికి వెంటనే టెండర్లు పిలవాలని, చెరువుల పై పూర్తి హక్కులు గంగపుత్రులకే ఉండాలని గంగపుత్రులు ఉన్నచోట సొసైటీ లలో ఇతరులకు కొత్త సంఘాలు చేయకుండా జీవో తీసుకురావాలని,బిసి ఏ గ్రూపు లో కి ఏ ఇతర కులాలను చేర్చకుండా చూడాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి బాల గంగాధర్, గౌరవ అధ్యక్షులు బట్టు నరేందర్, లీగల్ అడ్వయిజర్ దుబ్బాక రవి కుమార్, నాయకులు కోరట్ పల్లి ఆనంద్, మాడవేడి వినోద్ కుమార్, సుధీర్, సాయిలు, పెద్దన్న, లింగం, గంగాధర్, బాలయ్య, పోతన్న తదితరులు పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న పలువురు

పంటల రక్షణకు చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నందిపేట్



మాట్లాడుతున్న వ్యవసాయధి అధికారి

కృషి విజ్ఞాన కేంద్రం రుద్రూర్ శాస్త్రవేత్తలు బృందం శనివారం మండల కేంద్రంలో పర్యటించింది. వ్యవసాయ శాఖ అనుసంధానంతో దత్తాపూర్ గ్రామ సంయుక్త రోగ నిర్ధారణ క్షేత్రాన్ని ఈ బృందం సందర్శించారు . సోయాచికుడు మొక్కజొన్న వరి ఆయిల్ ఫామ్ తదితర పంటలలో క్షేత్ర సందర్శన నిర్వహించి మొక్కజొన్న పంటలో బ్యాక్టీరియా కాండం కుళ్ళు ఆశించినట్టుగా గమనించమన్నారు. దీని నివారణకు సూచనలు ఇచ్చారు.

తదనంతరం వరి పంటలో పరిశీలించిన పిదప వరి ఆకుల కొనలు తెల్లగా మారి పైనుండి కిందికి ఎండిపోవడం గమనించమాని దీనిని లీఫ్ స్కాల్డ్ అని గుర్తించి దాని నివారణకు కార్బెండేజిం మ్యాంకొజెబ్ కలిగిన మిశ్రమాన్ని ఎకరానికి 500 గ్రాములు చొప్పున లేదా థయోఫానేట్ మిథైల్ అనే మందును ఎకరానికి 200 గ్రాములు చొప్పున పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రాజ్ కుమార్ , శ్వేత , విజయ్ , మండల వ్యవసాయ అధికారిని జ్యోత్స్న భవాని , వ్యవసాయ విస్తరణ అధికారి గంగాధర్ , రైతులు భూమన్న, బోరన్న, గంగా కిషన్ తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ రిటైర్డ్ కార్యదర్శికి నోటీసు జారీ

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధి లోని పెర్కిట్ వ్యవసాయ సహకార సంఘంలో కార్యదర్శిగా పనిచేసి పదవి విరమణ పొందిన గౌస్ మొహినుద్దీన్ నుంచి రూ. లక్ష 85 వేలు రికవరీ చేయాలని జిల్లా కో-ఆపరేటివ్ అధికారి (డిసిఓ) నోటీసు జారీ చేసినట్టు సొసైటీ చైర్మన్ పెంట భోజ రెడ్డి శనివారం తెలిపారు .సొసైటీలో గతంలో కార్యదర్శిగా విధులు నిర్వహించి పదవి విరమణ చేసిన గౌస్ మొహీనుద్దిన్ సొసైటీ నుంచి అధికంగా ఇంక్రిమెంట్లు పొందినట్లు అధికారుల తనిఖీలలో వెల్లడైంది. సొసైటీ నుంచి ఇంక్రిమెంట్ డబ్బులు అధికంగా పొందిన లక్ష 85 వేల రూపాయలను ప్రస్తుత సొసైటీ పాలకవర్గం రికవరీ చేయాలని నోటీసులో పేర్కొన్నారు. ఈ నోటీసు విషయమై పై అధికారులకు తెలిపినట్టు ,వారు నెల రోజుల లోపు ఎంక్వయిరీ చేసి రికవరీ చేస్తామని చెప్పినట్టు ఆయన తెలిపారు.

బీజేపీ ఎంపీ లేఖపై

మున్సిపల్ తీర్మానాన్ని బహిష్కరిస్తున్నాం

- మున్సిపల్ కార్యాలయం ఎదుట మూతికి నల్ల బ్యాడ్జితో
- 19వ డివిజన్ కార్పొరేటర్ మీసాల సవిత శ్రీనివాస్ నిరసన

నవతెలంగాణ-కంఠేశ్వర్

19వ డివిజన్ పరిధిలోని కంఠేశ్వర్ బైపాస్ రోడ్డు చౌరస్తాలో ధర్మపురి శ్రీనివాస్ విగ్రహ ప్రతిష్టపన కోసం శనివారం నిర్వహించిన మున్సిపల్ కార్యవర్గ సమావేశాన్ని బహిష్కరిస్తూ మున్సిపల్ కార్యాలయం ఎదుట మూతికి నల్ల బ్యాడ్జితో 19వ డివిజన్ కార్పొరేటర్ మీసాల సవిత శ్రీనివాస్ నిరసన వ్యక్తం చేశారు. గతంలో బీజేపీకి చెందిన అప్పటి మున్సిపల్ చైర్మన్ డా. భారతి రాణి పదవిలో వున్నప్పుడు మరణించారని, అప్పట్లో సైతం ఆమె విగ్రహం ప్రతిష్టాపన చేయాలని తీర్మానించి విస్మరించారని తెలిపారు. తాజాగా ఎంపీ అరవింద్ లేఖతో మున్సిపల్ కార్యవర్గం సమావేశం నిర్వహించడాన్ని బహిష్కరిస్తున్నట్టు తెలిపారు. డీఎస్ కుటుంబీకులు అందరూ కలిసి విన్నవిస్తే తాము బహిష్కరించేవాళ్లము కామని అన్నారు.



నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలుపుతున్న 19వ డివిజన్ కార్పొరేటర్ మీసాల సవిత శ్రీనివాస్

IN THE COURT OF THE IV ADDL DISTRICT JUDGE AT NIZAMABAD
M.VO.P.No.57 of 2024

Between:Smt. Tekurla Margavva ...Petitioner
and
Kunepally Srikanth & others ...Respondents

To,
R-2 Smt. Jasthi Soundarya W/o. Srinivas rao, aged Major, Occupation: Bussiness-Cum-Owner of RTC Hire Bus NoTS-08- UE-0809, Presently residing at H.No.5-11-561, P & T Colony, Yellamagutta, Nizamabad.

Whereas the above named Petitioners filed the above claim petition for grant of compensation U/s 166 of M.V Act. The notices sent to you were returned unserved. Take Notice that the above case is posted on 14-08-2024 for your appearance. You are hereby required to appear either in person or through an advocate before the said court on 14-08-2024 at 10.30 A.M failing which the matter will be decided in your absence.

//By the order of the court//

G.SAI SUMANTH GOUD,
ADVOCATE, NIZAMABAD

రోడ్డుపైనే వాహనాల పార్కింగ్



నవతెలంగాణ-భిక్కనూర్

పట్టణంలో వాహనదారులు ఇష్టానుసారంగా రోడ్డుపైనే వాహనాలను పార్కింగ్ చేస్తూ ఇతర వాహనాలకు, ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు టిఫిన్ సెంటర్లు, బ్యాంకు కార్యాలయం ముందు వాహనదారులు రోడ్డుపైనే వాహనాలను నిలిపి పనులు చేసుకోవడంతో బస్సులు, ఇతర వాహనాలు రోడ్డుపై వెళ్లడానికి తీవ్ర ఇబ్బందుల ఎదురవుతున్నాయి. రోడ్డుపై వాహనాలు నిర్వహించడం కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. పోలీస్ శాఖ అధికారులు ఇష్టానుసారంగా రోడ్డుపై నిలుపుతున్న వాహనాలపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రోటరీ ఆధ్వర్యంలో వృద్ధులకు టవల్స్ పంపిణీ

నవతెలంగాణ-ఆర్మూర్

రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో మండలంలోని అంకాపూర్ లాలన వృద్ధాశ్రమంలో 60 మంది వృద్ధులకు శనివారం టవల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు రజనీష్ కిరాడ్ మాట్లాడుతూ ఇటీవల ఆశ్రమాన్ని సందర్శించినప్పుడు వృద్ధులకు తువాళు అత్యవసరమని గుర్తించి,రోటరీ క్లబ్ సభ్యులు మహాలింగం శెట్టి కుమారుని పుట్టినరోజు సందర్భంగా వారి సహకారంతో వృద్ధులకు అందజేశామన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు రజనీష్ కిరాడ్, సెక్రెటరీ రాస ఆనంద్,స్పాన్సరర్ మహాలింగం శెట్టి, వైస్ ప్రెసిడెంట్ రాధా కిషన్,జాయింట్ సెక్రెటరీ బొడ్డు వినాయక్ తదితరులు పాల్గొన్నారు.



టవల్స్ అందజేస్తున్న సభ్యులు

ప్రజాపాలనలో యూనివర్సిటీలకు
రెగ్యూలర్ వైస్‌ఛాన్సలర్‌లు కరువు

- రెగ్యులర్ వీసీలను నియమించాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అర్ఎల్ మూర్తి డిమాండ్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కాంగ్రెస్ ప్రజా పాలనలో రాష్ట్రంలోని యూనివర్సిటీలకు రెగ్యులర్ వైస్ ఛాన్సలర్ లు కరువయ్యారని, అన్ని యూనివర్సిటీలకు వెంటనే రెగ్యూలర్ వైస్ ఛాన్సలర్ లను నియమించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి డిమాండ్ చేశారు. శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్ యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ యూనివర్సిటీ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి పాల్గొని మాట్లాడుతూ గత ఆరు నెలల నుండి రెగ్యులర్ వీసీలు లేకుండానే ఇన్చార్జ్‌లచే యూనివర్సిటీల పరిపాలన నిర్వహించడం సరికాదని అన్నారు. తక్షణమే సెర్చ్ కమిటీ సమావేశం జరిపి ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా వైస్ ఛాన్సలర్ లను నియమించాలని డిమాండ్ చేశారు.


మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి

అదేవిధంగా యూనివర్సిటీలలో సరైన వసతులు కల్పించడం కానీ, అభివృద్ధికి నిధులు కేటాయించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం పేరుతో ఏర్పడ్డ తెలంగాణ యూనివర్సిటీ కి ఈ బడ్జెట్లో చిన్న చూపు చూడడం తగదన్నారు. వెంటనే విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలని మంత్రిని కేటాయిస్తేనే యూనివర్సిటీ అభివృద్ధి చెందుతాయని ఆయన అన్నారు. విద్యార్థులకు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ కల్పనలో ప్రభుత్వం అడుగులు వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులపై పడుతున్న అధిక మెస్ చార్జీల భారాన్ని ప్రభుత్వం చిత్తశుద్ధితో మాఫీ చేయాలన్నారు.

తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల కన్వీనర్ మమత మాట్లాడుతూ తెలంగాణ విశ్వవిద్యాలయానికి అభివృద్ధి పేరా 200 కోట్ల నిధులను తక్షణమే కేటాయించాలన్నారు. కాని అన్ని యూనివర్సిటీలకు 500 ల కోట్ల రూపాయలు కేటాయించడం సరికాదన్నారు. కోటరీ కమీషన్ సిఫార్సులను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలనీ, లేకపోతే భవిష్యత్తులో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేష్, జిల్లా సహాయ కార్యదర్శి దీపిక, యూనివర్సిటీ అధ్యక్షులు శివ,యూనివర్సిటి ఉపాధ్యక్షులు దినేష్, లక్ష్మణ్, సాయి, తదితర నాయకులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడి నిలిపివేయాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొండ గంగాధర్

నవతెలంగాణ-మాక్లూర్

అంతర్జాతీయ నిబంధనలను ఉల్లంఘించి పాలస్తీనపై ఇజ్రాయిల్ దాడి చేయడం సరైంది కాదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొండగంగాధర్ అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం మండలంలోని దాస్‌నగర్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ నిబంధనల అనుగుణంగానే వ్యవహరించాలని, అహంకార పూరితమైన అమెరికా బలాన్ని తీసుకొని దాడి చేయడం సరైనటువంటిది కాదని అన్నారు. తక్షణమే దాడులు నిలిపి వేయాలని, అంతర్జాతీయ నిబంధనలకు అనుగుణంగా ఉండాలని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ద్యారంగుల శ్రీనివాస్, కమిటీ మల్లయ్య, నరసింహులు, గంగాధర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ-మాక్లూర్

ఆలూరు మండలంలోని కల్లేడ గ్రామంలో స్నేహితుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్నేహ యూత్ అధ్వర్యంలో పండ్ల పంపిణీ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2006-07 సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థులు స్నేహ యూత్ సొసైటీల ఏర్పడి ప్రతి సంవత్సరం విద్యార్థులకు బహుమతులు అందించడం, స్కూల్ కు సంబంధించిన సౌకర్యాలు ఏర్పాటు చేయడం, రక్తదాన కార్యక్రమాలు చేయడం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంటామన్నారు. కార్యక్రమంలో స్నేహ యూత్ సభ్యులు మనీష్ గౌడ్, ప్రణయ్ కాంత్, మనీష్, సందీప్, రాజు, రాకేష్, షఫీ, రంజిత్, సుధీర్ ప్రవీణ్, వినోద్, రాకేష్ సాగర్, రాజేష్, భరత్, సిద్ధాంత్, ప్రీతం , గంగాధర్, సంతోష్, విద్యార్థులు పాల్గొన్నారు.

మలేసియాలో రాంచంద్రపల్లి వాసి మృతి

నవతెలంగాణ - మాక్లూర్

ఆలూరు మండలంలోని రాంచంద్రపల్లి గ్రామానికి చెందిన శిరసు వెంకట్ (45) మలేషియాలో అనారోగ్యంతో మృతి చెందినట్లు శనివారం గ్రామస్థులు తెలిపారు. గత ఆరు సంవత్సరాలుగా జీవనోపాధి కోసం మలేషియా వెళ్లారని తెలిపారు. గత మంగళవారం అనారోగ్యంతో మృతి చెందినట్లు తెలిపారు. శనివారం రాత్రి స్వగ్రామానికి శవం చేరుకుంటుందని, ఆదివారం అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. మృతుని కుటుంబం చాలా బీద కుటుంబమని, దహన సంస్కారాలు నిర్వహించేందుకు సైతం డబ్బులు లేవని, గ్రామస్థులు తల ఇంత పోగు చేశారు. కుటుంబానికి సహాయ సహకారాలు అందించారు. మృతునికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవలని వడ్డెర కుల సంఘం జిల్లా నాయకులు ఇడగోటి సాయిలు కోరారు.

గంగపుత్రుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆర్మూర్

గంగ పుత్రుల సమస్యలు పరిష్కరించాలని పట్టణానికి చెందిన రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ బట్టు నరేందర్ కోరారు. హైదరాబాద్ మత్స్య భవన్ కమీషనర్ ఆఫీస్ రాష్ట్ర మత్స్యశాఖ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌ను శనివారం సన్మానించి జిల్లా గంగపుత్రుల సమస్యలను వివరించినట్టు తెలిపారు. జిల్లాలోని అర్సపల్లిలో 2 కోట్లతో మంజూరైన ఫిష్ మార్కెట్ పనులను తొందరగా పనులను చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గంగపుత్ర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పల్లికొండ అన్నయ్య, డిసిసిబి డైరెక్టర్ కె ఆనంద్ ,ప్రధాన కార్యదర్శి అల్లుల బాలగంగాధర్, లీగల్ అడ్వైజర్ రవి కుమార్ ,కోశాధికారి దుంపల సుధీర్ కుమార్ ,డీఎఫ్సీఎస్ మాజీ డైరెక్టర్లు టపా గంగాధర్ , మీసాల రవి, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై పోలీస్ పోలీస్ అధికారులకు అవగాహన

నవతెలంగాణ-బోధన్

నూతన న్యాయ చట్టాలపై శనివారం పోలీసులకు, పోలీసు అధికారులకు అడిషనల్ పీడీలు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వైజయంతి, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ లక్ష్మీ నరసయ్య ఆదేశాల మేరకు బోధన్ కోర్టు ప్రాంగణంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణలో భారతీయ న్యాయ సంహిత చట్టం 2023 గురించి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డాక్టర్ సమ్మయ్య క్లుప్తంగా వివరించారు.భారతీయ నాగరిక సురక్ష సంహిత 2023 గురించి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిదిరాల రాణి వివరించారు.భారతీయ సాక్ష్య అదినియం న్యాయం 2023 గురించి పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్యామ్ రావ్ వివరించారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎసిపి శ్రీనివాస్ , ఇన్స్పెక్టర్ లు బోధన్ సీఐ వీరయ్య, బోధన్ రూరల్ సిఐ కె నరేష్, వర్ని ఎస్ఐ బి. కృష్ణ కుమార్,రుద్రూర్ ఎస్ఐ అప్పారావు, వర్ని ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కె బాబూ, ఎడపల్లి ఎస్ఐ వంశీ కృష్ణ, స్టేషన్ రైటర్లు , బోధన్ కోర్టు పోలీస్ కానిస్టేబుల్ , ఎక్సైజ్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

లారీలతో ఇక్కట్లు

పార్కింగ్ తొలగించాలని కాలనీవాసుల వినతి

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని ఆజాంగంజ్ లో రహదారికిరువైపుల నిలిపి ఉంచుతున్న లారీలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం కాలని వాసులు ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. భారత ఆహార సంస్థ గోదాములకు వెళ్ళే లారీలు రహదారికి ఇరువైపులా నిలిపి ఉంచుతున్నారని దాంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ద్వి చక్ర వాహనాలు సైతం వెళ్లరాకుండా , నడక ప్రయాణం కూడా ఇబ్బందిగా మారిందన్నారు.కార్యక్రమంలో ఏసోబు కృష్ణయ్య యాదగిరి గౌడ్ వెంకటేశ్వర్లు శ్రీనివాస్ ప్రభాకర్ గౌడ్ రమణ తదితరులు పాల్గొన్నారు

జాతీయ కమిటీలో కామారెడ్డి వాసికి చోటు

నవతెలంగాణ-కామారెడ్డి

అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య (ఏఐఎఫ్డిఎస్) విద్యార్థి సంఘం యొక్క జాతీయ జనరల్ బాడీ సమావేశాలు ఆగస్టు 1, 2 తేదీల్లో ఓంకార్ భవన్ హైదరాబాద్‌లో నిర్వహించినట్టు జబ్బర్ నాయక్ తెలిపారు. ఈ సమావేశాలకు 12 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు పాల్గొనగా, జనరల్ బాడీ సమావేశంలో జాతీయ కమిటీలో కామారెడ్డికి చెందిన తనకు కేంద్ర కమిటీ సభ్యులుగా తీసుకున్నట్టు తెలిపారు.

ఎస్‌బీఐ ఖాతా కోసం పాట్లు

నవతెలంగాణ-భిక్కనూర్

పట్టణంలోని భారతీయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులో ఖాతాదారులు తమ ఖాతాలను తీయడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత వారం రోజుల నుంచి బ్యాంకు ఖాతా కొరకు బ్యాంకు చుట్టూ తిరిగిన బ్యాంక్ అధికారులు సర్వర్ పని చేయడం లేదని ఖాతాదారులను బ్యాంకుల చుట్టూ తిప్పుకుంటున్నారు. కొన్ని సమయాలలో ఖాతాదారులు తమ ఖాతాల నుండి డబ్బులు తీసుకోవడానికి బ్యాంకుకు వెళ్లిన ఖాతా బుక్కులు తీసుకువస్తేనే డబ్బులు ఇస్తామని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. గత కొంతకాలంగా ఎస్‌బిఐ బ్యాంకులో విధులు నిర్వహిస్తున్న బ్యాంకు అధికారులు ఖాతాదారులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బ్యాంక్ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు.

మహిళలు
స్వయం నిర్ణయాధికార స్వేచ్ఛకై పోరాడాలి

- పీవోడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డా. పిట్ల సరిత

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సమాజంలో సగభాగం అయిన మహిళలు నేటికీ తమ స్వయం నిర్ణయాధికార స్వేచ్ఛను కలిగి లేరని అందుకోసం పోరాడాలని పిఓడబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డా. పిట్ల సరిత పిలుపునిచ్చారు. నిజాంబాద్ నగరంలోని నీలం రామచంద్రయ్య భవన్లో జరిగిన పి ఓ డబ్ల్యు నిజాంబాద్ నగర ఏడవ మహాసభ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో పురుషాధిక్య భావజాలం పెచ్చుమీరుతోందని అన్నారు. మహిళలను రెండవ శ్రేణి పౌరులుగా చూస్తున్నారని అన్నారు ఎలాంటి నిర్ణయాలైన కుటుంబంలో గానీ సమాజంలో గాని ఆమె స్వయంగా నిర్ణయం తీసుకునే హక్కును లేకుండా చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా దేశంలో మనువాద భావజాలం మరింత ప్రమాదకరంగా ముందుకు వస్తుందని అన్నారు. మునుముందు కూడా ఇలాంటి పోరాటాల లో ముందుండాలని, మహిళా సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. పిఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ మాట్లాడుతూ రాష్ట్రంలో కూడా మహిళలపై హింస అత్యాచారాలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భారతి నగర నాయకులు అనంత, సబిత ఆకుల, నీలం లక్ష్మి, పొన్ను మానస, ఆకుల స్వప్న, సురేఖ, రేఖ, గంగ రాజ్యలక్ష్మి, జి. సంజన, పిడి ఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, పివై ఎల్ జిల్లా నాయకులు గుంట్ల రమేష్, ఐఎఫ్టియు నగర ప్రధాన కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.


జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

తల్లి పాలు బిడ్డకు సంజీవని

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/ఏర్గట్ల/రెంజల్/కంఠేశ్వర్

పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతం లాంటిదని,బిడ్డలు ఆరోగ్యంగా ఉండేందుకు తల్లిపాలు సంజీవనిల పనిచేస్తాయని భీంగల్ ఏసిడిపిఓ జ్ఞానేశ్వరి అన్నారు. శనివారం మండలంలోని బషీరాబాద్, ఉప్లూర్ గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాల్లో ఐసిడిఎస్ భీంగల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సరిత, మంజుల, అరుణమాల, పద్మ ప్రణవ, సువర్ణ, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల : అంగన్వాడీల్లో ప్రతి ఏటా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 1 వ తేదీ నుండి 7 తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తామని ఐసీడీఎస్ సూపర్ నాగలక్ష్మి తెలిపారు. ఇందులో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల విశిష్టతను గురించి అంగన్వాడీ టీచర్లు చిన్నారుల తల్లిదండ్రులకు వివరించారని. కార్యక్రమంలో, అంగన్వాడీ టీచర్లు, చిన్నారులు ,గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.


ఏర్గట్ల మండలం తొర్తిలో

రెంజల్ : ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్ల భాగంగా శనివారం రెంజల్ మండల పరిషత్ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యతను ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి వివరించారు. ఏడు నెలల లోపు ఉన్న చిన్నారులకు అన్నప్రసన, మూడు సంవత్సరాల లోపు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేష్ యాదవ్, సూపరిండెంట్ శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు, ఏపీఎం చిన్నయ్య, వ్యవసాయ విస్తీర్ణ అధికారి కరిపే రవీందర్, ఐ సి టి ఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి, అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కంఠేశ్వర్ : ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సిడిపిఓ డిచ్‌పల్లి వారి ఆధ్వర్యంలో జిజిహెచ్ లో తల్లిపాల వారోత్సవాలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతిమ రాజ్ మాట్లాడుతూ.. 9 నెలలు మోసి కన్న బిడ్డలను పెంచడంలో తల్లి పాత్ర ప్రముఖమైనదని ,తల్లిపాలలో అద్భుతమైన శక్తి ఉంటుందని, పుట్టిన బిడ్డకు వెంటనే స్తన్యం ఇవ్వడం చాలా అవసరమని తెలిపారు. దీనిపై అవగాహన కల్పించేందుకు ఆగస్టు 1-7 తేదీ వరకు ప్రపంచ దేశాలలో తల్లిపాల వారోత్స వాలను జరుపుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి స్వర్ణలత, కోఆర్డినేటర్ రంజిత్ ,అంగన్వాడీ టీచర్లు సురేఖ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

మాదిగల చిరకాల ఆకాంక్ష నెరవేరింది

- ఎస్సీ వర్గీకరణకై మందకృష్ణ

అలుపెరుగని పోరాటం : నాయకులు

నవతెలంగాణ-మద్నూర్

ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకై మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాట ఫలితమే సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంలో శుభపరిణామమని జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ అన్నారు. శనివారం మాజీ ఎంపీ ఆహ్వానం మేరకు నాడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బీబీ పాటిల్ ఆయనకు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

మోదీ, మందకృష్ణల చిత్రపటాలకు పాలభిషేకం

పోతంగల్ : మండల కేంద్రంలో ఆనంద్‌నగర్‌లో ఎస్సీ వర్గీకరణ సమర్థనీయమని సుప్రీంకోర్టు ధర్మాసనం తేల్చి చెప్పడం హర్షనీయమని పలువురు పేర్కొన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ సమర్థించడం వలన, ఎంఆర్‌పిఎస్ నాయకులు, పబ్బా శేఖర్, కార్యకర్తలు నరేంద్ర మోదీ, మందకృష్ణ మాదిగ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.



పోతంగల్ మండల కేంద్రంలో..

మాదిగల చిరకాల ఆకాంక్ష నెరవేరింది

జక్రాన్‌పల్లి : మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు శ్యామ్ మాదిగ ఆధ్వర్యంలో మొన్న ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణపై సుప్రీంకోర్టు అనుకూల తీర్పును హర్షం వ్యక్తం చేశారు. 30 ఏళ్ల పాటు సుదీర్ఘ పోరాటం చేసిన గౌరవ మందకృష్ణ మాదిగ గారి చిత్రపటానికి పాలాభిషేకం శనివారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు శ్యామ్ మాదిగ మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగల సుదీర్ఘ పోరాటం ఆకాంక్ష నెరవేరిందని ఎస్సీ వర్గీకరణ మాదిగ, మాదిగ ఉపకులాల జీవితాలలో వెలుగులు నింపుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బండారి వెంగళరావు, పిల్లి గంగారాం, నట్ట బావన్న, బర్ల శ్రీను, నాయకులు కనక శ్రీదిఫ్, దిలీప్, ఎమ్మార్పీఎస్ నాయకులుపిల్లి సుమన్, డప్పు భూమన్న, నర్సయ్య నట్ట మదు, బండారి ఎర్రన్న, నట్ట రమేష్, నట్ట రాకేష్, నట్ట సుజయ్, తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణపై తీర్పు హర్షణీయం: టీడీపీ

బోధన్ : ఎస్సి వర్గీకరణ చట్టబద్ధం అని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం సమంజసనీయమని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి,న్యాయవాది సి. హెచ్ వి హన్మంతరావు అన్నారు.తీర్పు పట్ల తెలుగుదేశం పార్టీ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు శనివారం ఆయన తెలిపారు. రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమాన్ని సుదీర్ఘకాలం కొనసాగించి విజయవంతమైన ఎంఆర్ పిఎస్ నాయకుడు మందకృష్ణ మాదిగ , ఆయన బృదానికి హన్మంతరావు అభినందనలు తెలిపారు.

రెంజల్ :రెంజల్ మండలం నీలా గ్రామంలో ఎస్సీ వర్గీకరణ స్వాగతిస్తూ డప్పు తరువులతో ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ గారి భూమయ్య, జిల్లా సహాయ కార్యదర్శి బండారి పోశెట్టి, స్థానికులు వినోద్ ,లాలు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు నరేష్, రవి, శ్రీను, గంగాధర్, సైదులు, రాములు, నరసన్న, బండారి లక్ష్మవ్వ తదితరులు పాల్గొన్నారు.

భీంగల్ : ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ చేసిన 30 సంవత్సరాల నిరంతర పోరాటం నెరవేరిందని మండల ఎమ్మార్పీఎస్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదాలు తెలపడంతో శనివారం భీమ్గల్ పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బస్టాండు నుండి బడా భీంగల్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి విగ్రహానికి పూలమాలలు వేశారు.


భీంగల్‌లో అంబేద్కర్ విగ్రహానికి, మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

మంత్రి తుమ్మలను కలిసిన మానాల

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయన పరిధిలోకి వచ్చే వివిధ శాఖల నూతన చైర్మన్లు, మేనేజింగ్ డైరెక్టర్లతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాకు చెందిన రాష్ట్ర విత్తనాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మార్క్ఫెడ్ చైర్మన్ మారా గంగారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు స్వీట్ల పంపిణీ

నవతెలంగాణ-ఏర్గట్ల

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తిథి భోజన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పాల్గొని ఆయన తరపున విద్యార్థులకు స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణాచారి మాట్లాడుతూ.. పూర్ణానందం తిథి భోజన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, ఆయనను స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది ముందుకు రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు మునీరోద్దీన్, ప్రసాద్, పవన్, రాజశేఖర్, సమిత, కోమలి, పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

నవతెలంగాణ-భిక్కనూర్

పట్టణంలో దోమల నివారణ కొరకు గ్రామపంచాయతీ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గ్రామంలోని మురికి కాలువలు, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ పంచాయతీ సిబ్బంది చేత వేయించారు. గ్రామ ప్రజలు ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, నీరు నిల్వ కారణంగా దోమలు అధికంగా వ్యాపిస్తాయని పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ గ్రామ ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్‌కు
పూర్వ విద్యార్థుల సీసీ కెమెరాల వితరణ

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ ఉన్నత పాఠశాల తెలుగు మీడియంలో 1998-99 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు శనివారం సీసీ కెమెరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న ముఖ్య అతిథి పి రఘునాథ్ మాట్లాడుతూ పాఠశాల పరిసరాల భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. కెమెరాలను అందజేసిన పూర్వ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థి మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల నిర్వహించుకున్న మా పదవ తరగతి మిత్రుల సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనంలో మేమందరం కలిసి పాఠశాలకు సీసీ కెమెరా ఇవ్వాలని నిర్ణయించుకున్నామని తెలిపారు.


సీసీ కెమెరాలు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

బీడీ కార్మికుల జీవన భృతి పెంచాలి

నవతెలంగాణ-ఆర్మూర్

తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో బీడీ కార్మికులకు 4016/- జీవనభృతి పెంచాలని శనివారం పట్టణం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగాతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం,ముత్తన్న మాట్లాడుతూ పట్టణంలోని వివిధ వార్డులు ,మామిడిపల్లి, పెర్కిట్, ప్రాంతాలలో బీడీలు చుట్టే కార్మికులు, ప్యాకింగ్ కార్మికులు, చాటన్ కార్మికులు, బట్టి వాళ, వాచ్మెన్లు ,ఆఫీస్ వర్కర్లు, ఇతరులు అనేక సంవత్సరాలుగా బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. బీడీ కార్మికులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు ,తూర్పాటి శ్రీనివాస్ ,నజీర్, పద్మ, సునీత ,,లక్ష్మి , బీడీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు

రైతు బీమా కుటుంబానికి ధీమా

నవతెలంగాణ-నిజాంసాగర్

రైతు బీమా కుటుంబానికి ధీమా అని మండల వ్యవసాయ విస్తరణ అధికారి రేణుక అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతు సోదరులు ఆగస్టు 5వ తేదీ వరకు రైతు బీమాను దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. రైతు బీమా దరఖాస్తు ఇవ్వని వారు 5 లక్షల బీమా వర్తించదని పేర్కొన్నారు. రైతు మరణించిన తర్వాత అధికారులు, ప్రజాప్రతినిధులను గాని 5 లక్షల బీమా కోసం అడిగిన ఏం ప్రయోజనం ఉండదన్నారు. ఆపదలో ప్రభుత్వం నుంచి అందించే బీమాతో మీ కుటుంబాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి రక్షించుకోవచ్చని తెలిపారు. కావున వెంటనే ఎవరైతే రైతులు బీమాను చేసుకోలేరో వారు మీ సేవ ద్వారా అప్లై చేసుకోవాలని సూచించారు.